SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం
(ఆదివారపు సంచికతోసహా)

	ఏజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—35

ఉదయం *** విజయవాడ సోమవారం 22—5—1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సం. 51 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

సాధన అమృతా
ఆదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హెయిర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ఫార్మా
లాంబు: సాగర్ అపార్ట్ మెంట్స్, హైదరాబాద్ (ఎ.పి.)
17/A, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్-1.

కీర్తిశేషులు శ్రీ సంజీవయ్య అస్థికలను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు విజయవాడ వద్ద కృష్ణానదీ జలాలలో నిమజ్జనం చేసిన దృశ్యం. అంతకుముందు సిటీ కాంగ్రెస్‌వారు అస్థికల పాత్రను పూలరేగింపుగా తీసుకొని వెడుతున్న దృశ్యం.

నదీజలాల వివాద పరిష్కారానికి ముఖ్యమంత్రులచర్చలు ఉత్తమం

ప్రధాని సూచన: అవసరమైతే సహాయానికి సంసిద్ధత

రాష్ట్రాల మధ్య అవగాహన కూడా అత్యావసరమని స్పష్టీకరణ

"పన్నులు ఎగ్గొట్టారని కొందరు ఫిలిం పరిశ్రమవాళ్ల మీద ఇన్‌కమ్‌టాక్సువాళ్లు దాడిచేశారుట. కొందరు కలిసి ఆత్మసంరక్షణ కోసం ఉమ్మడిగా చర్య తీసుకుంటారుట! మనమూ....."

మద్రాసు, మే 21.

అంతరాష్ట్ర నదీజలాల వివాదాలు, ఆ వివాదాల సంబంధించి రాష్ట్రాల ముఖ్యమంత్రులు పరిష్కారం చేసి వాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు. ఈ విషయంలో అవసరమైతే తాను సహాయపడగలనని కూడా ఆమె వెల్లడించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి రాజభవన్‌లో శ్రీమతి ఇందిరాగాంధీని కలిసి కొని, సుమారు ఇరవై నిమిషాల సేపు సంప్రదింపులు జరిపారు.

అనంతరం శ్రీమతి గాంధి పత్రికా ప్రతినిధులతోమాట్లాడుతూ, అంతర్రాష్ట్ర నదీజలాల వివాదాలను వాటికి సంబంధించిన ముఖ్యమంత్రులు పరిష్కారం చేసికోవాలని సూచించారు. ఆ విధంగా చేసికొనడం సులభమనీ, తాము చేయగలిగిందేమయినా ఉంటే, తప్పక సహాయం చేయగలమనీ ఆమె చెప్పారు.

తమిళనాడుకు కావేరీ నదీ జలాలపై పైనూరుతోను, పిరువాళి జలాలపై కేరళతోను గల వివాదాలకు శీఘ్ర పరిష్కారం కనుగొనేందుకు ప్రధాన మంత్రిని జోక్యం చేసికోవాలని శ్రీ కరుణానిధి కోరారు.

విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి గాంధి జవాబు చెపుతూ, అలాంటి వివాదాలతో దానికి సంబంధించిన పార్టీల మధ్య కొంత అవగాహన ఉండడం అవసరమన్నారు. చిక్కులు ఏవయినా, సమస్యలపై పార్టీలు చర్చ జరపడం సులభమనీ, వాటివల్ల శీఘ్రంగా పరిష్కారాలు కుదరగలవని తమ భావమనీ ప్రధాని చెప్పారు.

ప్రధానితో సమావేశం అనంతరం శ్రీ కరుణానిధి పత్రికల వారితో మాట్లాడుతూ, నదీ జలాల వివాదాలతో పాటు, కావేరి డెల్టా అధునీకరణ పథకాన్ని గుర్తించి కూడాఆమెతో చర్చించినట్లు చెప్పారు.

నదీ జలాలకు సంబంధించి తమ వైఖరిని వివరిస్తూ ఏ ఒక్క రాష్ట్ర శ్రేయస్సు దెబ్బతినకుండా నదీ జలాల వివాదాలు పరిష్కారం కావాలనే తాము కోరుతున్నామని అన్నారు. పరిష్కారానికి తాము కృషి చేయగలమని శ్రీమతి గాంధి చెప్పారన్నారు.

శ్రీ బర్కతుల్లాఖాన్ పూర్వీకుల భవనం

వర్యస్ — కు బహూకరణ

అబ్బాస్, మే 21 : రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ బర్కతుల్లాఖాన్, బోధపూర్‌లోని తమ పూర్వీకుల గృహాన్ని అర్యసమాజానికి సహకారంగా ముఖ్యమంత్రి ముర్తాజా ఫైజుల్లాఖాన్ బోధపూర్ దివాన్‌గా పనిచేసినప్పుడు స్వయం దయానంద ఆ భవనంలో జస చేశారు.

అగర్తలాలో పెనుతుపాను

భవనం కూలి ఒక వ్యక్తి మృతి

అగర్తలా, మే 21 : అగర్తలాలోను, పరిసరాలలోను మొన్నటరాత్రి సంభవించిన పెనుతుపానులో ఒక భవనం కూలిపోగా పి. డబ్ల్యు. డి. అధికారి ఒకరు మరణించారు. పలుగురు గాయపడ్డారు.

గంటకు 184 కిలో మీటర్ల వేగంతో వచ్చిన ఈ తుఫానువలన వందలాది పూరిపాకలు నాశనమైనాయి. చెట్లు పెకలించుకుపోయాయి. టెలిగ్రాఫ్ స్థంభాలు పడిపోయాయి.

కర్నూలులో 3 వేల రూపాయల బంగారు నగల మోసం

కర్నూలు, మే 21 : కర్నూలులోని శ్రీ వెంకటా చలపతి షరాఫ్ బజార్‌లోని ఒక బంగారు నగల వర్తకుని మోసం చేసి సుమారు మూడు వేల రూపాయిల విలువగల నగలను ఒక వ్యక్తి ఎత్తుకు పోయాడు.

ఈ సంఘటన గత ఆదివారం జరిగింది. శనివారం సాయంత్రం ఆ దుకాణానికి ఆతడు వచ్చి, తన పేరు కృష్ణారెడ్డి అని చెప్పుకున్నాడు. తన బంధువుల వివాహానికి నగలు కావాలని దుకాణదారునితో ఆతడు చెప్పి, నగలు చూపమన్నాడు. వర్తకుడు సుమారు మూడు వేల రూపాయిలు విలువగల బంగారు నగల చూపాడు. ఆ వ్యక్తి పర్సు మరచిపోయానని చెప్పి అడ్వాన్సుగా రు 25 ఇచ్చి, మరునాడు సాయంకాలం వచ్చి నగలు తీసుకు వెడతానని చెప్పాడు. ఆదివారం సాయంకాలం 4—30 గంటలకు ఆ వ్యక్తి, 14 ఏళ్ల కుర్రవానితో కలిసి వచ్చాడు. నగలను చూపమని అడిగి, వాటిని నగల పెట్టెలో పెట్టి, ప్యాకెట్ కట్టవలసిందిగా వర్తకునితో చెప్పాడు. ప్యాకింగ్ అయిపోయిన తర్వాత తనవద్ద కొంత డబ్బు తక్కువయిందని చెప్పి, ఆ నగల పెట్టెను, కుర్రవాడిని అక్కడే ఉంచి, ఇప్పుడే వచ్చి నగలు రీసికొంటానని మాట ఇచ్చాడు. రెండు గంటలయినా ఆ వ్యక్తి తిరిగి రాక పోవటంతో, వర్తకునికి అనుమానం వచ్చి, ఆ వ్యక్తిని గురించి ఆ కుర్రవాడిని అడిగాడు. ఆ వ్యక్తి తనకు తెలియదనీ, తాను కూలీ మాత్రమేననీ ఆ కుర్రవాడు చెప్పాడు. అంత ఆ వర్తకుడు నగల పెట్టెను తెరిచి చూచాడు. కాని అది అతను పాకింగ్ చేసిన పెట్టె కాదు. మరొకటి. దానిలో సీసం ముక్కలు మాత్రం ఉన్నాయి కాని నగలు లేవు. అయితే ఈ పెట్టె రంగు, సైజు వర్తకుడు పాక్ చేసిన పెట్టెరంగు, సైజు ఒక్కటే.

దర్యాప్తు చేయగా, ఆ వ్యక్తి ఒక లాడ్జిలో దిగాడని, తన పేరు కృష్ణారెడ్డి అని సంతకం చేశాడని, కడపజిల్లా రాయచోటి తాలూకాలోని ముడుంపాడు గ్రామవాసిగని చిరునామా ఇచ్చాడని తెలిసింది.

ఈ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారుదర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి)

ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల సంజీవయ్య అస్థి నిమజ్జనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : కీర్తిశేషులు దామోదరం సంజీవయ్య అస్థికలను నేటి ఉదయం ఇక్కడ మూసీ, ఈసా నదుల సంగమం వద్ద, అశేష ప్రజానీకం, ప్రముఖుల సమక్షాన నిమజ్జనం చేయడం జరిగింది.

రాష్ట్రంలో కృష్ణా గోదావరి నదుల తీరాన గల ముఖ్య ప్రాంతాల వద్ద, తటాకాలలోను శ్రీ సంజీవయ్య అస్థికలను నేడు మంత్రులు, ప్రముఖ కాంగ్రెసు నాయకులు నిమ్మజ్జనం చేశారు.

హైదరాబాద్‌లో— అస్థికలకలశాన్ని ప్రజల దర్శనార్థం రాత్రి తెల్లవార్లు గాంధిభవన్‌లో ఉంచారు. శ్రీ కన్వర్‌సెన్‌ప్రసాద్‌జైస్వాల్ పర్యవేక్షణలో భజనమండలులవారు రాత్రి తెల్లవార్లు భజనలు చేశారు. రామధున్ ఆలపించారు.

నేటి ఉదయం 8.30 గంటలకు అస్థికల కలశాన్ని అలంకృతమైన జీపుమీద ఉంచి పూరేగింపుగా సంగమ స్థలానికి తీసుకు వెళ్లారు. జీపుమీద శ్రీ సంజీవయ్య చిత్రపటం ఉంచారు. మంత్రులు శ్రీయుతులు డి. మునుస్వామి (శ్రీ సంజీవయ్య సోదరుని కుమారుడు), ఎం.ఆర్. శామ్‌రావు, శ్రీయుతులు కొండా లక్ష్మణబాపూజీ, బి. రామదేవ్ (నగర కాంగ్రెసు అధ్యక్షులు), ఎ. పి. సి.సి. కార్యదర్శి కేశవులు జీపుపై ఆసీనులైనారు.

జీపునకు ముందు పోలీసు బ్యాండువారు, భజనమండలులవారు రామ్‌ధున్ తదితర భజనలు గానం చేస్తూ నడిచారు.

జీపు వెనుక వరుసగా నడిచిన కార్లలో మంత్రులు శ్రీయుతులు టి. హయగ్రీవాచారి, ఎం. మాణిక్‌రావు, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు జి. వెంకటస్వామి, మల్లిఖార్జున్, పి. సి. సి. కార్యదర్శి శ్రీ చక్రపాణి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ, నగర పాలకసంఘం ప్రత్యేకాధికారి శ్రీ సి. ఎస్. శాస్త్రి, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎం. నరసింగరావు, శాసనమండలి సభ్యురాలు శ్రీమతి రాజమణిదేవి, శాసనసభ్యులు శ్రీమతి శాంతాబాయ్, శ్రీయుతులు నారాయణరెడ్డి, రహ్మత్‌ఆలీ నాగం కృష్ణ మొదలైన ప్రముఖులు ఉన్నారు.

పూరేగింపు నాంపల్లి, అబిడ్స్, కోటి, పుత్లిబౌలి, జాంబాగ్, ముజాంజాహి మార్కెట్ సిద్ధి అంబర్‌బజార్, అప్జల్ గంజ, పత్తర్ గట్టి, చార్మినార్, లాడ్‌బజార్, పురానాపూల్, మీదుగా 10.50 గంటలకు సంగమం వద్దకు చేరింది.

దారిపొడవునా 20 చోట్ల ప్రజలు పూరేగింపును ఆపి అస్థికల కలశానికి పూలదండలు పుష్పగుచ్ఛాలు సమర్పించారు. సుల్తాన్ బజార్ వద్ద శ్రీయుతులు దయాచారి, సందరినాథ్ పుష్పగుచ్ఛాలు సమర్పించారు. ఉస్మాన్‌గంజ వద్ద శ్రీ దయానంద్, అఫ్జల్‌గంజ వద్ద శ్రీ అబూబకర్ యూసఫ్ పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

అస్థికల కలశాన్ని సంగమం వద్దకు తీసుకువచ్చాక గాంధిసమాధి వద్ద పెవిలియన్ వద్ద 10 నిముషాలు ఉంచి దానిపైగంగా జలం చల్లారు. ఆ తర్వాత శ్రీయుతులు మునుస్వామి, శామరావు అస్థికలశాన్ని గాంధి సమాధి వద్దకు తీసుకువెళ్లగా మంత్రాపఠనం కలశంపై గంగా జలం చల్లడం జరిగింది. రామధున్ గానం జరిగిన తర్వాత కలశాన్ని సంగమం వద్దకు తీసుకువెళ్లారు. సంగమ స్థలం నిన్నటి వరకు పూర్తిగా ఎండిపోయి ఉంది. అస్థినిమజ్జనానికి వీలు కల్పించడం కోసం నిన్ననే అక్కడికి హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌ల నుంచి జలాలు వదలడం జరిగింది.

శ్రీయుతులు శామరావు, మునిస్వామి మోకాలు లోతు నీళ్లలోకి వెళ్లి అస్థి నిమజ్జనం చేశారు. అదే సమయంలో హైదరాబాద్ ఫ్లయింగ్ క్లబ్‌కి చెందిన విమానం పైనుంచి పూలు చల్లింది.

నిమజ్జన కార్యక్రమం పూర్తయిన తరువాత పెవిలియన్‌లో బహిరంగ సభ జరిగింది. శ్రీ సంజీవయ్య దేశానికి, ప్రజలకు చేసిన సేవలకు పత్రాలు జోహార్లర్పించారు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణబాపూజీ, శ్రీ శామరావు, శ్రీ చంద్రపాటి ప్రసంగించారు. శ్రీమతి గాంధికి శ్రీ సంజీవయ్య గొప్ప అండగా ఉండేవారని వారందరూ అభిప్రాయపడ్డారు. దేశంలో పూర్తి సోషలిజం స్థాపనకు ఆమె తన కార్యక్రమాలను అమలుపర్చాలనుకుంటున్న తరుణంలో శ్రీ సంజీవయ్య మృతిచెందడం దురదృష్టకరమని వారు అన్నారు.

రామధున్‌తో సభ ముగిసింది.

కృష్ణాజిలాలలో

విజయవాడ, మే 21 : పర్లీయు కాంగ్రెసు నాయకులు శ్రీ దామోదరం సంజీవయ్య అస్థి నిమజ్జన కార్యక్రమం నేటి ఉదయం

(మిగ- 5 వ పేజీలో)

జీతాలపై కూడా గరిష్ఠ పరిమితి విధింపు

ఆర్. టి. సి. సూపర్‌వైజర్ల సభలు ప్రారంభిస్తూ మంత్రి శ్రీ మండలి సూచన

విజయవాడ, మే 21 : రైతులపై భూపరిమితి విధింప బడుతున్నది. పట్టణ ఆస్తులపై పన్ను విధింపబడుతున్నది. అదే విధంగా పెద్ద పెద్ద జీతాలు తీసుకుంటున్నవారి జీతాలపై కూడా పరిమితిని విధించవలసిన అవసరత సమసమాజ స్థాపన దృష్ట్యా లేకపోలేదు అని సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేటి ఉదయం ఇక్కడ ఆర్. టి. సి. సూపర్‌వైజర్‌ల సంఘం 16వ వార్షిక సభలను ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

జీతాల విషయంలో గరిష్ఠ పరిమితి వెయ్యి రూపాయిల వరకూ ఉంటే బాగుంటుంది. ఇది పరిశీలించాల్సి ఉన్నది. అయితే ఇదే సమయంలో చాలా తక్కువగా జీతాలు తీసుకుంటున్న వారి జీతాలకు ఒక కనిష్ఠ పరిమితిపెట్టి దానిని పెంచాలి అని మంత్రి పేర్కొన్నారు.

ఈ సమావేశానికి ఆర్. టి. సి. సంస్థ జెనరల్ మానేజరు శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ అధ్యక్షత వహిస్తూ "ఉద్యోగులంతా కూడా చిత్తశుద్ధితో ప్రజాసేవా ధర్మాన్ని పాటించాలి" అని సూచించారు.

మంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ, ఆర్. టి. సి. ఉద్యోగులపై ప్రయాణికుల నుంచి చాలా ఫిర్యాదులు వినవస్తూ ఉంటాయి. కాని ఇట్టివి రాకుండా ఉద్యోగులంతా తమ సౌకర్యాలతో పాటు ప్రయాణికుల సౌకర్యాలపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి' అని హితవు చెప్పారు.

తొలుత శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు స్వాగత

(మిగతా 5 వ పేజీలో)

అనర్హులకు శాసనమండలికి ఎన్నికలు

పదిమంది కాంగ్రెస్ అభ్యర్థుల పేర్ల ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి స్థానిక సంస్థల నియోజకవర్గాలనుంచి పోటీ చేయడానికి ఈ క్రింది 10 మందికి అభ్యర్థిత్వాలు ఇచ్చినట్లు ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. చక్రపాణి ఈవేళ సాయంకాలం ప్రకటించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు క్రింది వారి అభ్యర్థిత్వాలను ఖరారు చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెసుకు వర్తమానం పంపింది.

ఎన్నిక చేయబడిన అభ్యర్థుల పేర్లు :—

కడప :— శ్రీ ఎ. చంగల్‌రెడ్డి (ప్రస్తుత సభ్యుడు)

అనంతపురం :— శ్రీ ఐ. వోబయ్య.

చిత్తూరు :— శ్రీ పి. ఎస్. గురువారెడ్డి (తిరుపతి పురపాలక సంఘాధ్యక్షుడు), శ్రీ ఎస్. టి. వీరరాఘవులు.

కర్నూలు :— శ్రీ కె. ఇ. మాదన్న, (మాజీ శాసనసభ్యుడు), శ్రీ వి. వెంకట్రామారెడ్డి.

పశ్చిమ గోదావరి :— శ్రీ నెక్కంటి వెంకట బనార్జనరావు, శ్రీ కె. నారాయణస్వామి.

తూర్పు గోదావరి :— శ్రీ ఎం. వేణుగోపాల్, శ్రీ రేమెళ్ల తిరుపతిరావు (జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు).

ఎన్నిక చేయబడిన అభ్యర్థులు ఈ నెల 23వ తేదీలోగా ఆయా ఎన్నికల ఉద్యోగుల వద్ద తమ అభ్యర్థిత్వ పత్రాలు దాఖలు చేయాలని శ్రీ చక్రపాణి కోరారు.

రాజాజీతో సిద్ధార్థ శంకర్‌రే సమావేశం

మద్రాసు, మే 21 : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే నేడు స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారిని ఇక్కడి ఆయన నివాసంలో కలుసుకున్నారు.

మర్యాద కోసం శ్రీ రే రాజాజీని కలుసుకున్నారని శ్రీ రాజగోపాలాచారి విలేకరులకు చెప్పారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 21 : విజయవాడలో అత్యధిక ఉష్ణోగ్రత 111 డిగ్రీలు.

పంజాబ్ సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలు

భారత దళాలచే తరిమివేత: ఇద్దరు పాకీస్తానీ సైనికుల మృతి

చండీఘర్, మే 21: ఖల్కా రంగంలోని భారత భూభాగంలోకి పాక్ గస్తీ దళాలు నిన్న నేడు పెక్కుసార్లు అక్రమ ప్రవేశం పాయి.

రెండుసార్లు భారత సరిహద్దు భద్రతా దళాలు వారిని ఉపసంహరించుకోవలసిందిగా కోరాయి. అయితే పాక్ దళాలు ఉపసంహరించుకోవటానికి మారుగా కాల్పులు జరిపారు. భారత భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరుపగా ఇద్దరు పాక్ సైనికులు మరణించారు. కనీసం ఇద్దరికి గాయాలు తగిలాయి. భారత దళాలకు ఎట్టి నష్టం సంభవించలేదు.

నిన్న మధ్యాహ్నం సుమారు 12—30 గంటలకు పాకిస్తాన్ గస్తీ దళాలు కాల్పుల విరమణ రేఖను దాటి ఖల్కా రంగంలో ఛాల్ ప్రాంతంలో ప్రవేశించారని అధికారవర్గాలవారు చెప్పారు.

భారత భద్రతా దళాలు వీరిని గుర్తించి వెళ్లిపొమ్మని కోరారు. భారత దళాలలోని సీనియర్ అధికారులు పాక్ దళాలలోని అధికారులతో మాట్లాడారు. పాకిస్తానీలు ఉపసంహరించుకోవటానికి ఒప్పుకొనక పైగా కాల్పులు జరిపారు.

భారత దళాలు కూడా కాల్పులలోనికి దూకడం చేస్తారు. ఈ కాల్పులలో ఒక పాక్ సైనికుడు మరణించాడు. మరొకడు గాయపడ్డాడు. పాకిస్తాన్ సైనికులు వెనుకకు తరిమివేయటం జరిగింది అని అధికార ప్రతినిధి చెప్పారు.

పాకిస్తాన్ దళాలు వెనుకకు వెళ్లిపోయాయి. ఈ కాల్పులు ఆరు గంటలసేపు జరిగాయి.

నేటి ఉదయం కూడా పాకిస్తానీ సైనికులు ఛల్రారంగంలో ఎలాంటి కవ్వింపు చర్య లేకుండా భారతసైనికులపై కాల్పులు జరిపారు అని, ఫలితంగా భారత సరిహద్దు భద్రతా దళానికి చెందిన ఒక సైనికుడు మరణించాడని అధికార వర్గాలవారు చెప్పారు. రైఫిల్ ప్రముఖులు ఉన్నారు.

గుంటూరులో ఘోరమైన అగ్నిప్రమాదం

500 ఇండ్లు పరశురామప్రీతి

గుంటూరు, మే 21 : ఇక్కడి కొరిటిపాడులో నేటి ఘోరమైన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు 500 ఇండ్లు పరశురామప్రీతి అయినాయి.

ఈ అగ్నిప్రమాదం నేటి ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైనది. ఆ సమయంలో ఈదురు గాలులు బాగా వీస్తున్నాయి. గుంటూరు పట్టణంలోని మూడు అగ్నిమాపక దళాలు, విజయవాడ నుంచి రప్పించబడిన ఒక అగ్నిమాపక దళం ఉదయం నుంచి సుంటలు అల్పు దానికి శక్తివంచన లేకుండా కృషి చేసి సాయంకాలానికి సుంటలు అదుపులోకి తెగలినాయి. నేటి రాత్రి 7 గంటల ప్రాంతంలో కూడా అగ్నిమాపక దళాలు ఇంకా అక్కడక్కడ మంటలను అర్పుతూనే ఉన్నాయి.

అసిస్టెంట్ డివిజినల్ ఫైర్ ఆఫీసర్ శ్రీ ఎం. కృష్ణమూర్తి అధ్యక్షతన అగ్నిమాపక దళాధికారులు శ్రీ కె. రామారావు శ్రీ పి. భద్రయ్యల నాయకత్వాన అగ్నిమాపక సిబ్బంది ఈ అగ్నిప్రమాదాన్ని అదుపులోకి తెచ్చే కృషిలో పాల్గొన్నారు. ప్రమాదములో ఎవరికీ ప్రాణహాని లేదు. ఆస్తినష్టం వివరాలు అందలేదు. అయితే కొన్ని వందలమంది నిరాశ్రయులైనారు.

—:o:—

మద్రాసులో 106 డిగ్రీల ఉష్ణోగ్రత

మద్రాసు, మే 21 : మద్రాసునగరంలో నేడు 106 డిగ్రీల (ఫారన్‌హీట్) ఉష్ణోగ్రత ఉన్నది. ఈ వేసవిలో ఇంత ఎక్కువ ఉష్ణోగ్రత ఉండడం ఇదే మొదటిసారి.

కేంద్ర కార్మిక సంఘాల జాతీయ మండలి ఏర్పాటు

ఐ. ఎన్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., హెచ్. ఎం. ఎస్. నాయకుల అంగీకారం

న్యూఢిల్లీ, మే 21 : తమ కార్యకలాపాలలో "అవగాహనను, సహకారాన్ని, సమన్వయాన్ని" పెంపొందించుకొనేందుకు కేంద్ర ట్రేడ్ యూనియన్ల జాతీయ మండలిని స్థాపించాలని మూడు ప్రధాన మయిన ట్రేడ్ యూనియన్ సంస్థలయిన ఐ. ఎన్. టి. యు. సి., ఎ. ఐ. టి. యు. సి., హిందు మజ్దూర్ సభ నాయకులు నేడు నిర్ణయించారు.

నేటి ఉదయం రెండు గంటలసేపు జరిగిన సమావేశం అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ట్రేడ్ యూనియన్ కర్తవ్యాలను నిర్వహించి, ఉమ్మడి డ్యాములు, ఉమ్మడి కార్యాచరణ కోసం బ్యాకును సాధించడం జాతీయ మండలి స్థాపనలో గల ఉద్దేశాలలో ఒకటిగా చెప్పబడుతోంది. ఈ మండలి తొలి సమావేశం నెల 30న న్యూఢిల్లీలో జరుగుతుంది.

దేశ కార్మిక వ్యవహారం మంత్రితో ఈ నిర్ణయాన్ని సూత్రప్రాయంగా పర్కొన్నారు. రాష్ట్రం కార్మిక మంత్రుల సమావేశం జరగబోతున్న సమయంలో ఈ నిర్ణయం వెలువడింది.

మూడు ప్రధాన కార్మిక సంస్థలు తొలిసారిగా ఈ ఏడు కలిసి మే దినోత్సవాన్ని జరిపాయి. మార్క్సిస్టుల నాయకత్వాన గల సి. ఐ. టి. యు. మాత్రం జాతీయ మండలిలోలేదు.

సాధారణ మండలి సమావేశంలో తీసుకొనే నిర్ణయాలు ఏకాభిప్రాయం ప్రాతిపదికగా ఉండాలని నేటి సమావేశంలో పాల్గొన్న మూడు సంఘాల ప్రతినిధులు అంగీకరించారు. ఎ. ఐ. టి. యు. సి. తరపున శ్రీ ఎన్. ఏ. డాంగే, శ్రీ సతీష్ లూథా, హెచ్. ఎం. ఎస్. తరపున శ్రీ మహేష్ దేశాయ్, ఐ. ఎన్. టి. యు. సి. తరపున శ్రీ టి. సి. భగవతి, శ్రీ ఎన్. కె. భట్, శ్రీ ఆర్. కె. దర్కార్, శ్రీ హెచ్. డి. ముఖర్జీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

మరణం

మా పెంపుడు తండ్రిగారైన
శ్రీ గడ్డిపాటి సత్యనారాయణగారు
17—5—72వ తేదీన మమ్మల్ని దుఃఖ సాగరములో ముంచి స్వర్గస్థులైనారు. పెద్ద కర్మ 27—5—72వ తేదీన నాగాయలంకలో మా స్వగృహమందు జరుగును గా బంధుమిత్రులకు తెలియజేయడమైనది. ఇట్లు,
గడ్డిపాటి శివప్రసాద్ (దత్తత పుత్రుడు)
జననం: 1—7—1913
మరణం: 17—5—1972
భార్య: రంగనాయకమ్మ
కోడలు: కమలకుమారి

★ శుభవార్త ★

వివాహాది శుభకార్యములకు కావలసిన బెనారస్, కంచి, ధర్మవరం, ఆరణి, బెంగుళూరు పట్టుచీరలు సరికొత్త డిజైనులలో స్టాకు వచ్చినవి. తరలివచ్చండి.

ధర్మవరం శిల్కు హౌస్,
గవర్నరు పేట, విజయవాడ-2 ఫోను నెం. 74991

LITEX
లైటెక్స్ పథకం
ప్రకాశముగా మండి అధిక కాలము మనును
ఆర్ శాంతిలాల్ ఎలెక్ట్రిక్ కం
3వ, ఆలా వీధి, కలకత్తా-1.

హెవీ వెహికల్స్ ఫోకిరీ
(మిస్టర్ ఆర్ శాస్త్రి)
అనంత, మద్రాసు—54
ఈ రోజు నిర్మాణరంగంలో పోటీలో ఉన్నవారు వేయబడుతున్న జనరల్ మేనేజరు పిల్లి లెంబర్లను దాటుకు చేయగలరు ఉన్నారు. స్పెసిఫికేషన్ వివరములతో ఈ లెంబర్లు దాటుకొంటున్నవి పొందగోరువారు తేది 8—6—1972 నరుకు పని దినాలు ఆఫీసులో పొందగోరఱమ్మి నది. లెంబర్లు దాటుకొంటున్నవి పంపు అర్హత గల లెంబర్లు తాలూకు నెం. 6501/ఎ. ఎ/కాన్. పి. ఎస్/ఫ్యాక్ట్/ఎం—3/72—73 తేది: 29—4—1972 కొటేషన్లు, నమూనా ఫారములు ఖరీదు (ప్రతి రు. 5—15 పైసలకు (పేజ్ మార్కెట్లో ఖరీ—తరువు జమరాని మొత్తము) ఆఫీసు సూపరింటెండెంట్ జనరల్ మేనేజరుకు చెల్లించి ఆర్డర్ పొందగలరు. సరఫరా అర్హత గల లెంబర్లు మాత్రమే ఆఫర్ పంపవలెను.

వ్యాపారము
మా వద్ద గల (శ్రేష్ఠమైన హాండీ (క్రాఫ్ట్ విక్రయించుటకు మాతో సంప్రదించండి. వివరములకు: Victoria Technical Institute, Madras-2.

మిషనరీ అమ్మకము
దిగుమతి చేసుకొనబడిన హైడిల్ బర్గ్ మరియు మంచి స్థితిలోనున్న సింగిల్ డెమ్మీ ప్రింటింగ్ మిషన్ విక్రయించబడును. వివరాలకు వ్రాయండి: SM. Ramalingam, 101, Purasawalkam High Road, Madras-10. ఫోన్: 64383.

సబ్లీసులు కావలెను
మోటారు వాహనములందు సబ్లీసులు నడిపించుటకు నలుగురు కొత్త సబ్లీసులు కావలెను. మీరు యిటీవల తీసికొనియున్న ఫోటోగ్రాఫులతోను తిరుగు బాణానికి 70 పైసల స్టాంపులతోను దరఖాస్తు చేయగోరఱమ్మి నది. Bowthaini Films, 45, Kamdar Nagar, Madras - 34.

EDUCATIONAL
ఫీజు రు 20/—వంతున చెల్లించి, పోస్టల్ ట్యూషన్ ద్వారా 6నెలలో అకౌంటెంట్ కండ—బ్యాచిలర్ ఆఫ్ అకౌంటెంట్స్ (B.A.C.E.I) డిప్లమా. స్పెక్టెక్స్, మొదటి పాఠము ఉచితము. ఇంగ్లీషులో మాత్రము వ్రాయబడి. Central Educational Institute, 14, Daryaganj, Delhi - 6.

దేశమంతటా వడగాడ్పులు: 200 మందికి పైగా మృతి

ఉత్తరాది రాష్ట్రాలలో ఎండ తీవ్రతతో పాటు నీటి ఎద్దడి కూడా ఏర్పడినట్లు వెల్లడి

బొంబాయి, మే 21: దేశంలో ఉధృతంగా వున్న వడగాడ్పులవల్ల గత రెండు వారాలలోను 200 మందికి పైగా దుర్మరణం పాలయ్యారు.

ఒక్క బీహారు రాష్ట్రంలోనే 144 మంది మరణించారు. ఉత్తర ప్రదేశ్‌లో 39 మంది పశ్చిమ బెంగాల్‌లో 24 మంది ఒరిస్సాలోనలుగురు మరణించారు.

ఇది గాక అనేక రాష్ట్రాలలో నీటి ఎద్దడి ఏర్పడింది. బావులు, చెరువులు, కుంటలు ఎండిపోయాయి.

పశ్చిమ బెంగాల్‌లో గత 50 ఏళ్లలోఎన్నడూ లేనంత ఎక్కువగా వడగాడ్పులు వున్నాయి. నీటి వల్ల మరణాలు సంభవించడమే గాక, రాష్ట్ర జనాభాలో మూడవ వంతు ప్రజలు అనేక బాధలకు గురి అవుతున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న అనేక దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటించి ప్రజల బాధలను తొలగించడానికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేయగలదని హామీ యిచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో ఇంతవరకు వడగాడ్పుల వల్ల 39 మంది మరణించారు.

జాన్పీ జిల్లాలో నిన్న ఆరుగురు మరణించారు. జాన్పీ పట్టణంలో నలుగురు, పది మైళ్లలో గల బారనగర్‌లో ఇద్దరు పిల్లలు మరణించారు.

బుందేల్‌ఖండ్ ప్రాంతంలో నిన్న ఉష్ణోగ్రత 116 ఫారన్‌హైట్ డిగ్రీలు వున్నది.

కాన్పూర్‌లో ఒకరు, జిల్లాలో ఆరుగురు నిన్న మరణించారు. ఈ జిల్లా అంతటా వారం రోజులుగా వడగాలి ఉధృతంగా వీస్తున్నది

అనేక గ్రామాలలో బావులు ఎండిపోతున్నట్లు సమాచారం చేరింది.

గుజరాత్‌లో కూడా వడగాడ్పులు హెచ్చుగానే వున్నాయి. అహ్మదాబాద్‌లో 113 డిగ్రీల ఉష్ణోగ్రత వున్నది. ఇతర పట్టణాలలో కూడా పరిస్థితి ఇలాగే వున్నది.

జస్థాన్‌లో

రాజస్థాన్‌లోని ఎక్కువ ప్రాంతాలలో వారం రోజులుగా వడగాడ్పులు తీవ్రంగా వున్నవి. గంగానగర్, జైసల్మీర్‌లలో నిన్న 115 డిగ్రీల వేడి వున్నది. జైపూర్, అల్వార్, బికనీర్ తదితర పట్టణాలలో ఉష్ణోగ్రత 113, 114 డిగ్రీల మధ్య వున్నది.

బీహారులో

బీహారులో వడగాడ్పుల వల్ల మరణించిన వారిసంఖ్య 144 కు పెరిగింది. నిన్న వివిధ ప్రాంతాలలో 12 మంది మరణించారని వార్తలు వచ్చాయి.

గయ జిల్లా నవాడా సబ్‌డివిజన్‌లో ఎనిమిది మంది సంతాల్ పరగణాల జిల్లా సాహెబ్‌గంజ్ సబ్‌డివిజన్‌లో నలుగురు మరణించారు.

ఈ క్రింది జిల్లాలలో మరణాలు: గయ 25, పాట్నాలో 22, మాంఘీర్‌లో 21 హాజీపూర్‌లో 20, హజారీ బాగ్‌లో 3, పలమూలో 9, ధన్‌బాద్‌లో 7, పూర్ణియాలో 6, అవురంగాబాద్‌లో 5 భాగల్పూర్‌లో 3, ముజఫర్ పూర్‌లో ఒకరు మరణించారు.

నవాడాలో ఒక రిక్షా బండివాడు వడదెబ్బ తగిలి రోడ్డు మీద పడిపోయి వెంటనే ప్రాణం విడిచాడు. ఒక స్త్రీ పొలంలో పని చేస్తూ అక్కడే మరణించింది.

నవాడా సబ్‌డివిజన్ యావత్తు గత 10 రోజులుగా ఎండలతోను, వడగాడ్పులతోను మండిపోతున్నది. ఇక్కడ ఉష్ణోగ్రత 120 ఫారన్‌హైట్ డిగ్రీలకు తగ్గడం లేదు.

సంతాల్ పరగణాల జిల్లాలో వేడి గాలులకు వరి చేలు ఎండి పోయింది. జిల్లా అంతటా పశుగ్రాసానికి కరువు ఏర్పడింది. సింద్రిలో పెక్కు మందికి వడదెబ్బ తగిలినట్లు సమాచారం వచ్చింది.

ఒరిస్సాలో

ఒరిస్సా ఉత్తర ప్రాంతంలో వడగాడ్పుల వల్ల నలుగురు మరణించారు. బరిపాదాలో ఒక డ్రయివరు మరణించాడు. ఇక్కడ మొన్న 118.4 డిగ్రీల వేడి వున్నది. బావులు, చెరువులు ధాదాపు ఎండి పోయాయి.

మయూర్‌భంజ్ జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా వున్నది. కటక్ పట్టణంలో నిన్న 115 డిగ్రీల ఉష్ణోగ్రత వున్నది.

పంజాబ్‌లో

పంజాబ్, హర్యానా, చండీఘర్‌లలో గత తొమ్మిది రోజులుగా ఎండ తీవ్రంగా వున్నది. చండీఘర్‌లో నిన్న 110 డిగ్రీల ఉష్ణోగ్రత వున్నది. రోజంతా వడగాడ్పులు వీచాయి.

హర్యానాలోగ్రామీణప్రాంతాలలో చెరువులు బావులు ఎండి పోయాయి.

కర్నాల్ పట్టణంలోను, జిల్లాలోను నీటి ఎద్దడి ఏర్పడింది.

పశ్చిమ బెంగాల్‌లో అనావృష్టి పరిస్థితులు

రాష్ట్ర మంత్రులతో ప్రధాని చర్చలు

కలకత్తా, మే 21 : పశ్చిమ బెంగాల్‌లో అనావృష్టి పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నిన్న రాత్రి ఇక్కడ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించారు.

పశ్చిమ బెంగాల్ దుర్భిక్ష పీడితులకు తగు సహాయం

ప్రధానమంత్రి హామీ : త్వరలో కేంద్ర పరిశీలక బృందం రాష్ట్రానికి రాగలదని ప్రకటన

కలకత్తా, మే 21: పశ్చిమ బెంగాల్‌లో దుర్భిక్ష పీడిత జిల్లాల ప్రజల బాధలను నివారించేందుకు ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న హామీ ఇచ్చారు. అనావృష్టి వల్ల కలిగిన నష్టాన్ని, నిర్వహించవలసిన సహాయక కార్యక్రమాలను మదింపు చేసేందుకు కేంద్ర పరిశీలక బృందం త్వరలో పశ్చిమ బెంగాల్‌ను సందర్శించగలదని కూడా ఆమె, దుర్భిక్షపీడిత జిల్లాలైన మిడ్నాపూర్, పురులియా, బంకురా జిల్లాలలో పర్యటన సందర్భంగా బహిరంగ సభలలో ప్రసంగిస్తూ తెల్పారు.

ప్రధానమంత్రి మిడ్నాపూర్ జిల్లాలోని జార్‌గ్రామ్ వద్ద సుమారు 45 నిమిషాలసేపు గడిపారు. అక్కడ అదివాసులు విరివిగా హాజరైన సభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వానికి వారి ఇబ్బందులు పూర్తిగా తెలుసునని, వాటిని నివారించేందుకు శాయశక్తులా కృషి చేయగలదని హామీ ఇచ్చారు.

పూర్ణియాలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ జిల్లాలో నీటి పారుదల సదుపాయాల అభివృద్ధికి పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం పెక్కు పథకాలను తలపెట్టిందని తెల్పారు.

ఆస్ట్రియాలో నిక్సన్

(వ్రత్తాంతం)

నం ఆలస్యంగా దిగినదని అధ్యక్షుని పత్రికా వ్యవహారాల కార్యదర్శి రోనాల్డ్ జీగ్లర్ చెప్పారు.

దన్‌పై మీద గుమికూడిన 200 మంది ప్రదర్శకులను చెదరగొట్టడానికి 100 మంది పోలీసులు బెత్తాలను ప్రయోగించినప్పుడు పలువురు గాయపడ్డారని ఆస్ట్రియా రేడియో టెలివిజన్‌లు తెలియ జేశాయి.

కనీసం 12 మంది విద్యార్థులు దెబ్బలకు తాళలేక క్రిందపడి పోవడం, వారి శరీరాలనుంచి రక్తం కారడం కన్పించింది. మిగతా వారు పారిపోయారు.

అయిదుగురు ప్రదర్శకులు విమానాశ్రయంలో నిక్సన్‌కు స్వాగతమిచ్చే జనసమూహంలో చొరబడి నిక్సన్ హంతకుడు అని నినాదాలు చేశారు.

పోలీసులు వారిని చితక బాదుతూ లాగుతూ పోయారు.

విమానాశ్రయంలో లాంచన ప్రాయమైన ప్రసంగాలులేవు. జాతీయ గీతాలాపనలు లేవు.

రేడియో స్కోటస

అధ్యక్షుడు నిక్సన్ సోవియట్ యూనియన్‌కు బయల్దేరారని రేడియో మాస్కో నేడు తెలియ జేసింది.

పోల్జ్‌బర్గ్‌లో 3 వేలమంది ప్రదర్శనలు

పోల్జ్‌బర్గ్ ఆస్ట్రియా, మే21: 3000 మంది విద్యార్థులు, కార్మికులు, వామపక్ష కార్యకర్తలు నిక్సన్ వియత్నాం యుద్ధాన్ని స్థగితం చేస్తూ పోల్జ్‌బర్గ్ వీధులలో ప్రదర్శనలు జరిపారు.

న్యూఢిల్లీ, మే 21 : వియత్నాంలో నిక్సన్ జరిపిన దురాక్రమణ చేతన్ని గర్హిస్తూ కొంత మంది క్రైస్తవులు నేటి ఉదయం ఇక్కడ అమెరికా రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు చేశారు.



హానోయ్‌లోని పెట్రోల్ గిడ్డంగుల ప్రేల్చివేత

—అమెరికా విమానాల చర్య

సైగాన్, మే 21 : హానోయ్‌పై అమెరికా విమానాలు బాంబులు వేయగా నగర మధ్యభాగంలో వున్న పెట్రోలు గిడ్డంగులు ధ్వంసమైనవని నిన్న ఇక్కడ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

గత గురువారంనాడు ఈ దాడులు జరిగినవని 250 లక్షల లీటర్ల పెట్రోలు మంటలకు ఆహుతయినదని ఈయన తెలిపారు.

గురు, శుక్రవారాలలో అమెరికా విమానాలు 680 సార్లు దాడిచేసి పెద్ద ఎత్తున బాంబులు వేశాయి.

మొన్న నిస్సైనిక మండలంపై ఒక అమెరికన్ జెట్ విమానం కూల్చివేయబడిందని ఇంతవరకు కొత్త దాడులలో తాము 21 విమానాలకు కోల్పోయామని అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

ఇదిలా వుండగా తమ దేశాలు రెండు అమెరికా జెట్ ఫైటర్ విమానాలను కూల్చి వేసినవని కొంతమంది పైలెట్లు పట్టుబడ్డారని హానోయ్ రేడియో ప్రకటించింది.

అమెరికా విమానాలు 2 వేల, 4 వేల పౌండ్ల బాంబులను ప్రయోగిస్తున్నవి.

యు. పి. లో మృత వీరుల కుటుంబాలకు ఇళ్ళు

లక్నో, మే 21 : యుద్ధ మృతవీరుల కుటుంబాలకై భారత సైన్యంలోని మధ్య మండలంవారు నిర్మించిన 16 గృహాలలోను అయిదు గృహాలను నిన్న ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ యిటీవలి పోరాటంలో మరణించిన జవానుల భార్యలకు అందజేశారు.

గృహ సామగ్రితో సహా ఉన్న యీ యిళ్ల ఖరీదు సుమారు 15000 రూపాయలు.

అయిదు సంవత్సరాల తరువాత ఈ ఇళ్లకు వీళ్లే యజమానులు అవుతారు. అయిదు సంవత్సరాల వరకు సంవత్సరానికి ఒక రూపాయి చొప్పున వాళ్లు అద్దె చెల్లించాలి.

—:o:—

పాక్‌తో శాంతికై ప్రధాని చొరవ

మొరార్జీదేశాయ్ విమర్శ

అలహాబాదు, మే 21: పాకిస్తాన్‌తో శాంతి చర్చలకు చొరవ తీసుకున్నందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని సంస్థా కాంగ్రెసు నాయకుడు మొరార్జీదేశాయ్ నిన్న విమర్శించారు.

ఇచ్చట ఒక బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ పరాజయం పొందిన పాకిస్తాన్ శాంతి ప్రతిపాదనలు చేయాలే కాని భారత్ వీటిని చేయరాదని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి శాంతి చర్చల ప్రతిపాదనలు చేసినప్పటికీ, చర్చలకు పాక్ అధ్యక్షుడు తారీకు నిర్ణయించటానికి కూడా కాతరు చేయడం తేలంటే యిది భారత్‌కు అవమానకరమని శ్రీ దేశాయ్ అన్నారు.

ఆర్థిక సాంఘిక లక్ష్యాల సాధనలో ముందంజ వేయాలి

యువకులకు శ్రీమతి గాంధి విజ్ఞప్తి

కలకత్తా, మే 21 : తమ తమ విభేదాలు విడనాడి, దారిద్ర్య నిర్మూలనకు, సోషలిజం సాధనకు కృషి చేయవలసినదిగా యువకులకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తిచేశారు.

రవీంద్ర సరన్ ఆడిటోరియంవద్ద జరిగిన యువజన మహాసభలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ అవాంఛనీయ వ్యక్తులు పార్టీలోనికి ప్రవేశించకుండా అప్రమత్తతతో వ్యవహరించవలసినదిగా సభలోవారు కోరారు. అలాంటి వారివల్ల పార్టీకిగల మంచిపేరు దెబ్బతిని, తుదకు పార్టీ వినాశం కాగలదన్నారు. ఈ అవకాశాన్ని మార్క్సిస్టులు మొదలైన వీధ్రవాద పార్టీలు స్వప్రయోజనాలకు వినియోగించుకోగలవన్నారు.

కాలు నిలుదొక్కుకునేందుకు మార్క్సిస్టు పార్టీ కాంగ్రెస్‌ను అప్రతిష్టపాలు చేయాలని చూస్తూనే ఉన్నదన్నారు. పశ్చిమ బెంగాల్‌లో వారు వోడిపోయినప్పటికీ, లోక్ సభలో మార్క్సిస్ట్ పార్టీయే ప్రతిపక్షాలలో అధిక సంఖ్యాబలం గల పార్టీ అన్నారు.

దవుర్జన్యాలను సంక్షోభాన్ని పశ్చిమ బెంగాల్ యువకులు తుదకు నిర్మూలించినందుకు ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. దవుర్జన్యాల ద్వారా లబ్ధిపొంద సాధ్యంకాదు కనుక అలాంటి జీవన విధానాన్ని విడనాడాలన్నారు.

దేశ సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు సంపూర్ణంగా సాధించడానికి యువకులు నాయకత్వం వహించాలని కోరారు.

అంతకు ముందు ముఖ్య మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే మాట్లాడుతూ శ్రీమతి గాంధి నాయకత్వం క్రింద సోషలిజాన్ని సాధించడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నారని హామీ ఇచ్చారు.

—:o:—

సిమ్లా సమీపంలో అగ్నిప్రమాదం

సిమ్లా, మే 21 : కంగ్లా జిల్లాలోని లాల్ సింగ్ గ్రామంలో జరిగిన ఒక ప్రమాదంలో 26 యిళ్లు, నాలుగు పశువుల కొట్టాలుతగులబడి పోయాయి. ఈ ప్రమాదం గత గురువారం జరిగింది.

తమిళనాడు రక్షణ నిధి

(వ్రత్తాంతం)

దానికి కృషి చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

గత ఏడాది వచ్చిన భారత, పాకిస్తాన్ పోరాటం, దానికన్నా ముందు దేశం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితి భారతదేశ సమైక్యతను, పనులను చక్కదిద్దుకొనడంలో భారత్ సామర్థ్యానికి పెద్ద పరీక్ష అన్నారు. ఆ పరీక్షను మనం దిగ్విజయంగా అధిగమించామని ఆమె ప్రకటించారు. దేశ వ్యాప్తంగా—రాష్ట్రం చిన్నదయినా, పెద్దదయినా, వెనుకబడిన రాష్ట్రమయినా, పురోగతిలో ఉన్న రాష్ట్రమైనా—ప్రజలు, ప్రభుత్వము సమైక్యతతో వ్యవహరిస్తున్నట్లు, వీల్లైనంత వరకు త్యాగం చేయడానికి, సేవ చేయడానికి అన్ని వర్గాల ప్రజలు సుముఖంగా ఉన్నట్లు మనం చూస్తున్నామన్నారు.

దేశ రక్షణలో ఉత్తరప్రదేశ్ వహించిన పాత్రను శ్రీమతి గాంధి ప్రత్యేకంగా శ్లాఘించారు.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రధానికి చెక్కును సమర్పిస్తూ, ఉత్తరప్రదేశ్‌తో పోలిస్తే తమిళనాడు చిన్న రాష్ట్రమే కాని మొత్తం దేశ రక్షణ నిధి ఖు 25 కోట్లలోను తమిళనాడు వాటా రు 6 కోట్లు అన్నారు

శ్రీమతి గాంధి మాట్లాడుతూ విక్షోభం లోను, జవాభాలోను యు. పి. పెద్దదే కాని అది చాలా పేద రాష్ట్రమనీ, దేశంలో అంత కన్నా పేద రాష్ట్రం లేదనీ అన్నారు. గత ఏడాది జరిగిన భారత్, పాకిస్తాన్ యుద్ధంలో మరణించిన వారిలో యు. పి.కి చెందినవారే హెచ్చు అని కూడా ఆమె చెప్పారు. తీవ్రంగా గాయపడిన జవానులు, ఆఫీసర్లు ఆ రాష్ట్రానికి చెందినవారే అధికమనీ, దీనికితోడు ఆ రాష్ట్రం రు 5 కోట్లు పైగా రక్షణ నిధిని సేకరించిందనీ చెప్పారు.

దేశానికి సహాయపడడం, దేశాన్ని పటిష్టం చేయడం వంటి విషయాలలో స్నేహపూర్వకమైన పోటీ పడడంవల్ల వెనుకటి వీమీ లేదని కూడా ప్రధాని అన్నారు.

అంతకు ముందు, రక్షణ నిధికి ఉదారంగా విరాళం ఇచ్చినందుకు తమిళనాడు ప్రభుత్వానికి, ప్రజలకు శ్రీమతి గాంధి కృతజ్ఞత తెలిపారు.

శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ దేశ గౌరవాన్ని, సమైక్యతను కాపాడడంలో తమిళనాడు వెనుకంజ వేయదన్నారు. ఇటీవలి యుద్ధ సమయంలో ఈ రాష్ట్రం ప్రధానికి ఇచ్చిన మద్దతే ఇందుకు తార్కాణం అన్నారు.

తమిళనాడు తన హక్కుల కోసం పోరాటం సాగిస్తూ, కేంద్రంతో సహకరిస్తుందన్నారు

మద్దాసు రాక

శ్రీమతి గాంధి నేటి ఉదయం కలకత్తా నుంచి ఇక్కడికి రాగానే మనసైన స్వాగతం లభించింది. ఆమెతోపాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే వచ్చారు వీరికి తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె షా, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, మంత్రివర్గ సభ్యులు స్వాగతం ఇచ్చారు.

అనంతరం, టాపు లేని కారులో బలండ్ (గ్రౌండ్)కు వెళ్లారు.

శ్రీ సిద్ధార్థ శంకర్‌రే స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ రాజగోపాలాచారిని కలిసికొంటారు.

విమానాశ్రయం నుంచి బలండ్ (గ్రౌండ్) వరకు గం 16 కిలోమీటర్ల మార్గాన్ని చక్కగా అలంకరించారు. వడగాడ్పు వీస్తున్నప్పటికీ, ప్రజలు బారులు తీర్చి నిలబడి ప్రధానికి స్వాగతం చెప్పారు. శ్రీమతి గాంధిని చూడవచ్చిన వారిలో పురుషులకన్నా స్త్రీలే ఎక్కువ. ప్రధాని రానానే వీరంతా జయజయ ధ్వనాలు చెప్పారు మధ్యలో కారును నెమ్మది చేయించి, ప్రధాని పూలదండలను పంచిపెట్టారు.

అంతకు ముందు విమానాశ్రయం వద్ద ఇతర సంస్థలతో పాటు వివిధ మహిళాసంస్థలు ప్రధానికి పూలమాలలు వేశాయి.

నగరు స్వర్ణకారుల నిర్బంధం

తమిళనాడు స్వర్ణకారుల సంఘం సభ్యులు నలుగురిని విమానాశ్రయం బయట పోలీసులు నిర్బంధంలోనికి తీసుకున్నారు.

స్వర్ణ నియంత్రణ ఉత్తర్వులవల్ల గత దశాబ్దంగా తాము పడుతున్న చిరు లగట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం పైబడికి నిర్ణయంగా నల్లబెడాలా ప్రదర్శనే [illegible] తల పెట్టినట్లు పోలీసులు చెప్పారు.

వేర్పాటు ఉద్యమం వస్తే కఠినంగా అణచివేత

కరుణానిధి హెచ్చరిక : స్వయం ప్రతిపత్తి కోర్కె దేశ పటిష్టతకేనని వివరణ

ఊటకమండ్, మే 21 : స్వతంత్ర ప్రతిపత్తి కావాలంటూ తమిళనాడు చేస్తున్న విజ్ఞప్తిని కేంద్రం మంజూరు చేయని కారణంగా రాష్ట్రంలో గనుక వేర్పాటు ఉద్యమం తలెత్తితే దానిని రాష్ట్ర ప్రభుత్వం కటినంగా అణచివేయగలదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న యిచ్చట ప్రకటించారు.

నీలగిరి జిల్లా డి. ఎం. కె. సభలో శ్రీ కరుణానిధి ప్రసంగిస్తూ, తాను అమెరికా ఏజంటునంటూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సి. రాజేశ్వరరావు చేసిన ఆరోపణను శ్రీ కరుణానిధి ఖండించారు.

స్వతంత్ర ప్రతిపత్తికోర్కెవలన దేశానికి ప్రమాదం సంభవిస్తుందని విశ్వసించటానికి కారణం కనిపించదనీ దేశాన్ని పటిష్టం చేయటం కోసరమే తమ పార్టీ ఇలా కోరుతున్నదని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో అన్నారు.

తమిళనాడు ప్రభుత్వాన్ని పడగొట్టటానికి శత్రువులు చుట్టుముట్టి వున్నారని గూడా డి. ఎం. కె. పార్టీ సభ్యులకు ముఖ్యమంత్రి హెచ్చరించారు.

ఇండిరా కాంగ్రెసు తమ మొదటి శత్రువని అంతకు ముందు ప్రసంగించిన వారి ప్రసంగాలను ముఖ్యమంత్రి ప్రస్తావించి డి. ఎం. కె. ను శత్రువుగా కాంగ్రెసు పరిగణిస్తున్నదని, అయితే డి. ఎం. కె. మటుకు కాంగ్రెసును శత్రువుగా పరిగణించటంలేదని అన్నారు.

డి. ఎం. కె. తన ఎన్నికల ప్రణాళికలోని వాగ్దానాలను అమలు జరుపజేయని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండిస్తూ డి. ఎం. కె. ప్రభుత్వం తన అధికారం వలన సాధ్యపడేదంతా చేసిందని శ్రీ కరుణానిధి అన్నారు.

కమ్యూనిస్టులపై తీవ్ర విమర్శ

కేరళలో భూసంస్కరణల అమలుకు కమ్యూనిస్టులో ఏమిచర్యలు తీసుకున్నారని మిత వాద కమ్యూనిస్టులను అడుగుతూ, కేరళలో పైచర్యానికి తామే అక్కడ ముఖ్య మంత్రిని నియమించటం లేదని శ్రీ కరుణానిధి అన్నారు.

తమిళనాడు భూమి గరిష్ఠ పరిమితి విధింపు అనంతరం ప్రభుత్వం 21 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అయితే కేరళలో ఒక్క సెంటుభూమి గూడ ప్రభుత్వం తీసుకోనలేదు. అటువంటప్పుడు కమ్యూనిస్టులు సోషలిజం గురించి మాట్లాడటం ఎందుకు అని ఆయన ప్రశ్నించారు.

తిరుపూరు సమీపంలో గల మంచుపాళయంలో ఇంజనుతోసేంపలన మంగళూరు ఎక్స్‌ప్రెస్ ఆగిపోయింది. దీనితో అక్కడ నీలగిరి ఎక్స్‌ప్రెస్ గూడా ఆగిపోయినట్లు మద్రాసుకు వర్తమానం అందింది.

ఈ కారణంగా నీలగిరి ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసు వస్తున్న ముఖ్యమంత్రి ఆయన మంత్రివర్గ సహచరులు కారుల్లో మద్రాసుకు బయలుదేరారు.

బస్సు ప్రమాదంలో 45 మంది సజీవదహనం

— ఉత్తరప్రదేశ్‌లో దుర్ఘటన

అలిఘూర్, మే 21 : న్యూఢిల్లీ—పరియా లోయ్దలో ఖేరా రైల్వే క్రాసింగ్ సమీపాన మంగళ ఒక ప్రైవేట్ బస్సు బోల్తాకొట్టి, అగ్నిబుడిపోయిన కారణంగా కనీసం నలభై మంది ప్రయాణికులు సజీవంగా దహనమైపోయినట్లు తెలియవచ్చింది.

గుడులూరాలిన పలో ఇద్దరు ప్రయాణికు లలో ఒకరు ఆస్పత్రికి తీసుకు వెడుతుండ గానే, మరొకరు ఇక్కడ జిల్లా ఆస్పత్రి లోనూ చనిపోయారు.

(ఈ ప్రమాదంలో నలభై, నలభైమంది మరణించినట్లు నిన్న రాత్రి ప్రొద్దు పోయాక లక్నోలో అధికార వర్గాలవారు వ్యక్తపరిచారు.)

బస్సు శిథిలాలలో నల్లగా కాలిపోయిన మృతులు మాత్రమే కనిపించాయి. ప్రమాదంలో ఖచ్చితంగా ఎంతమంది మరణించారో అక్కడ అధికార వర్గాలవారు చెప్పలేక పోతున్నారు.

బస్సు యాజమాని శ్రీ సోహన్‌సింగ్. డ్రైవరు కాక ఎనిమిది మంది ప్రయాణికులు కూడా తగులబడిపోతున్న బస్సులో నుంచి తప్పించుకు బయటపడినట్లు తెలుస్తున్నది. వీరిలో ఇద్దరు ఆ తరువాత మరణించారనీ, కొందరు తీవ్రంగా గాయపడ్డారనీ కూడా తెలిసింది.

బస్సు న్యూఢిల్లీనుంచి పరియాకు వెడుతుండగాసుమారు మధ్యాహ్నం 12—30గంటలకు ప్రమాదం పాలైనట్లు వార్తలు అందాయి.

ఆ బస్సులో 59 మంది ప్రయాణికులు కూర్చునే సదుపాయం ఉన్నదనీ, అయితే 65 మంది ప్రయాణికులు కూడా దానిలోనికి ఎలా ఉప్పదనీ తొలివార్తలు పేర్కొన్నాయి.

—:o:—

నిక్సన్ మాస్కో పయనం

వాషింగ్టన్, మే 21 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్నక్కడనుంచి మాస్కో యాత్రకు బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట శ్రీమతి నిక్సన్, ఇతర అధికారులు వున్నారు.

నిక్సన్ మొదట ఆస్ట్రియాలోని వియోదయాత్రా కేంద్రమైన సాల్జ్‌బర్గ్ పట్టణానికి వెడతారు.

182 మంది విశేషులతో మరొక విమానం కూడా బయలుదేరి వెళ్ళింది.

1945 ఫిబ్రవరిలో యాల్టా సమావేశంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ పాల్గొన్న తర్వాత మళ్ళీ అమెరికన్ అధ్యక్షుడు రష్యా వెళ్లడం ఇదే ప్రథమం.

నిక్సన్ 13 రోజులు విదేశీయాత్ర జరుపుతారు.

రష్యాతో సంబంధాలు మెరుగు పరుచుకోడానికి, శాంతికిగల అవకాశాలను మెరుగుపరుచుకోడానికి అతి ముఖ్యమైన సంభాషణలు జరుపడానికి తాను మాస్కో వెడుతున్నానని, అండ్రూస్ విమాన స్థావరంనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరే ముందు నిక్సన్ పత్రికలవారితో చెప్పారు.

నిక్సన్ బృందం సాల్జ్‌బర్గ్‌నుంచి సోమవారంనాడు బయలుదేరి మాస్కో వెడుతుంది. స్వదేశానికి తిరిగి వచ్చేటప్పుడు ఇరాన్, పోలెండ్‌లను కూడా సందర్శిస్తారు.

చైనా విమర్శ

ప్రపంచంపై ఆధిపత్యం సంపాదించడం కోసం అమెరికా, రష్యాలు కలలు కంటున్నవని పెకింగ్ రేడియో నిన్న విమర్శించింది.

ఈ రెండు దేశాల ఆలోచనలను మాతనంగా ఆవిర్భవిస్తున్న దేశాలు పటాపంచలు చేయగలవని ఈ రేడియో పేర్కొన్నది.

నిక్సన్ మాస్కోయాత్ర సందర్భంగా ఈ ఈ ప్రకటన వెలువడింది.

యుద్ధ కైదీలకు కానుకలు, లేఖలు

వాఘా చౌకీ వద్ద మార్పిడి

అమృతసర్, మే 21 భారత, పాకిస్తాన్ దేశాల రెడ్‌క్రాస్ సంస్థల అధికారులు, యుద్ధ కైదీల నిమిత్తం నాలుగవసారిగా నిన్న కానుకల బంగీలను, లేఖలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు.

ఈ మార్పిడి యిక్కడకు సుమారు 22 కిలోమీటర్లు దూరంలోని వాఘా సరిహద్దు చౌకీవద్ద జరిగింది.

పాకిస్తానీలు భారత దేశంలోని యుద్ధ కైదీలకోసం 14,400 కానుకల బంగీలు, 68,233 లేఖలుగల 11 సంచులు అందజేశారు. భారత దేశంలో నిర్బంధించబడిన సివిలియన్లకోసం మరో 4,135 కానుకల బంగీలు కూడా అందజేయబడ్డారు.

భారతీయ రెడ్‌క్రాస్ పాకిస్తాన్‌లోని భారతీయ యుద్ధ కైదీలకోసం 650 కి పై కానుకల బంగీలు, ఏడు ఉత్తరాల సంచులు అందజేసింది.

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ ప్రతినిధి శ్రీ ఎ. మ్యేస్ పర్యవేక్షణలో ఈ మార్పిడి జరిగింది.

పాకిస్తానీ రెడ్‌క్రాస్ తరపున శ్రీమతి జి. ఎ. ఖాన్, భారతీయ రెడ్‌క్రాస్ తరపున శ్రీ ఎస్. ఎస్. బేడీ ఈ కార్యక్రమానికి బాధ్యత వహించారు.

హైదరాబాదు, మే 20 : కేంద్ర ప్రభుత్వ సమాచారశాఖ సంగీత నృత్య విభాగం వారు మే 22 తేదీలో హైదరాబాద్ నాంది భవన్‌లో సాయంత్రం 6—30 గం.లకు సంగీత నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు.

గ్రామీణులకు ఉపాధి పథకం

1971-72లో 7 కోట్ల పని దినాల కల్పన

న్యూఢిల్లీ, మే 21 : గ్రామీణులకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన అత్యవసర పథకం మొదటి సంవత్సరంలో అనగా 1971—72 లో దాదాపు 7 కోట్ల పని దినాలను సృష్టించింది.

ఆంధ్రప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, కేరళ, ఒరిస్సా, తమిళనాడురాష్ట్రాలు ఆ సంవత్సరానికి నిర్ణయించబడిన గరిష్ఠ లక్ష్యాలను అధిగమించాయి. మైసూరు, నాగాలాండ్, ఉత్తరప్రదేశ్‌వంటి మరికొన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతమైన నండిమార్ నిర్దిష్ట లక్ష్యాలను దాదాపు సాధించగలిగాయి.

గ్రామీణులకు ఉపాధి కల్పించేందుకు కేంద్ర రంగంలో ప్రణాళికేతర పథకంగా రు. 50 కోటి పెట్టుబడితో 1971—72 ఈ అత్యవసర పథకాన్ని ప్రారంభించడం జరిగింది. నాలుగవ ప్రణాళిక కాలంలో మిగిలి వున్న రెండు సంవత్సరాలలో రు. 100 కోట్ల పెట్టుబడితో ఈ పథకాన్ని కొనసాగిస్తారు.

దక్షిణాది నదులను కలిపే ప్రతిపాదన

కేంద్రమంతి వెల్లడి

న్యూఢిల్లీ, మే 21: దక్షిణాది నదులను కలిపే ఒక ప్రత్యేక ప్రతిపాదన ఉన్నట్లు రాజ్యసభలో ఒక ప్రశ్నకు నీటిపారుదల, విద్యుత్‌శాఖ ఉపమంత్రి శ్రీ జైబన్‌కురిల్ లిఖితపూర్వకమైన సమాధానం ఇచ్చారు.

గంగా, సోన్, నర్మదా, గోదావరి, కృష్ణా, పెన్నార్, కావేరి వంటి నదులను కలిపే ప్రతిపాదన జాతీయ జలగ్రిడ్‌లో భాగమున్నారు. ఈ ప్రతిపాదనపై సమితి నిపుణులు రెండవ సారి తమ అభిప్రాయాన్ని తెలియ జేయడానికి భారతదేశం వచ్చారనీ, వీరి నివేదిక వచ్చే జూలై ఆఖరుకు రాగలదని భావిస్తున్నామనీ ఆయన చెప్పారు.

మే 22, 23 తేదీలలో కార్మిక మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, మే 21 : మే 22, 23 తేదీలలో ఇక్కడ జరుగనున్న కార్మిక మంత్రుల సమావేశానికి కేంద్ర కార్మిక, పునరావాస విషయాల మంత్రి శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ అధ్యక్షత వహిస్తారు.

సమావేశం పారిశ్రామిక సంబంధాలను గూర్చి చర్చిస్తుంది.

ఆకాశవాణి

మంగళవారం మే 23

హైదరాబాద్—ఎ

405.4 మీ

విశాఖపట్నం 322.6 మీ
కడప 333.3 మీ

సా. 5.30 సంధ్య రా. 10.30 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి సుధావళి 6.45 వాద్య సంగీతం 7.15 ఎమ్. సీతారామానుజాచారి 7.45 సంకీర్తన 8.20 విజయవాడవార్త

మ. 12.05 చిత్రమీమ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వాద్యగోష్ఠి 1.30 వనితావాణి

సా. 5.30 ఎమ్. సీతారామానుజాచారి 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల కోరికలు గోష్ఠి 7.45 లలిత సంగీతం 8.00 చిత్రగీతమాలిక 8.15 చిత్రమీమ 8.30 ఎమ్. సీతారామానుజాచారి 8.45 ఆకాశగంగ—నాటిక 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 లలిత సంగీతం 7.35 ఫిల్మ్‌గానే 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రమీమ 9.00 రోషన్ ఆరా

మ. 2.00 వాద్యసంగీత్ 2.20 ఫిల్మ్‌గానే 2.30 స్త్రీలకు

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రమీమ 6.10 రంగుల రాట్నం 6.40 ఫిల్మ్‌గానే 7.05 కర్ణాటక సంగీతం 7.50 శ్రీరంగం పసీక్ష 8.05 ప్రసంగం 8.25 వాద్య సంగీతం 9.00 ఫిల్మ్‌గానే 9.30 నైరంగ్ 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ

విశాఖపట్నం 322.6 మీ

ఉ. 6.00 నుండి 9.00 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధ గేయాలు 7.15 లయవిన్యాసం 7.30 వాద్య బృందం 7.45 సంగీత శిక్షణ 8.20 వయోజన్

మ. 11.45 చిత్రతరంగిణి 12.05 శాస్త్రీయ సంగీత్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 వనితావాణి 1.30 చిత్రతరంగిణి 1.30 వనితావాణి 2.10 చిత్రతరంగిణి

సా. 5.30 వయోజన్ 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 6.55 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 యువభారతి 9.15 హైదరాబాద్ వార్త 10.30 ప్రసార సమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీ

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతాన్నులం 7.25 ఎ. ఎమ్. రాజా 7.45 పాంబరం కృష్ణన్ 9.04 చిత్రగానం.

మ. 12.00 ప్రత్యేక కార్యక్రమాలు 12.04 మీ 12.50 మెల్లిపై 1.04 స్త్రీలకు 1.30 చిత్రగానం 2.10 వాద్య గోష్ఠి 2.30 లలితా ఇంకర్

సా. 5.00 ప్రకటనలు 5.04 వయోజన్ 6.30 రూపకం 6.55 చిత్రగానం 8.04 రాగం, తానం, పల్లవి 8.35 వాద్యసంగీతం 8.55 మెల్లిపై 9.15 మెల్లిపై 9.30 పంక్తిపై అడ్డ చిత్రం 10.30 హిందూస్థానీ సంగీతం 11.04 ప్రసార సమాప్తి.

స్వర్గీయ దామోదరం సంజీవయ్య అస్థికలను విజయవాడకు తెచ్చిన రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు ఎమ్మార్కె రావు, [illegible] కృష్ణారావులను, కాంగ్రెసు ప్రముఖులు శ్రీయుతులు చదలవాడ వెంకటరావు, వీరమాచనేని మధ్యాదులను చిత్రంలో చూడవచ్చు.

1974లో రష్యానుంచి భారతీయ విజ్ఞానశాస్త్ర ఉపగ్రహ ప్రయోగం

మాస్కోలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మే 21 : సోవియట్ రాకెట్ సహాయంతో 1974 లో సోవియట్ యూనియన్‌నుంచి భారతీయ విజ్ఞానశాస్త్ర పరిశోధనా ఉపగ్రహాన్ని ఒకటి ప్రయోగించడం జరుగుతోంది.

ఈ ఉపగ్రహాన్ని పూర్తిగా భారత దేశంలోనే డిజైన్‌చేసి, తయారు చేస్తారు. బొంబాయిలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసర్చ్. అహమ్మదాబాద్‌లోని ఫిజికల్ రీసర్చ్ లేబరేటరీ రూపొందించే పెక్కు ప్రయోగాలను ఈ ఉపగ్రహం జరుపుతుంది.

వివిధ పరికరాలు సేకరించే సమాచారాన్ని ఉపగ్రహంలో నిల్వచేసి, భూమిమీదగల కేంద్రాల ద్వారా సంగ్రహించడం జరుగుతుంది.

ఈ ఉపగ్రహ ప్రయోగానికి సంబంధించి సోవియట్ విజ్ఞాన శాస్త్రాల అకాడమీ, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మే 10 వ తేదీన మాస్కోలో ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయి.

సుదూరతాలవద్ద సరాలకు సంక్లిష్టమైన ఉపగ్రహాలు డిజైన్‌చేసి, తయారు చేయడానికి దేశంలో ఈ ఉపగ్రహ నిర్మాణం ఒక ముఖ్యమైన మెట్టు కాగలదని ఇక్కడ అధికారులు పేర్కొన్నారు.

అంతరిక్షాన్ని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించుకునే విషయమై భారత దేశం ఇతర దేశాలతో ప్రత్యేకించి అమెరికా ఫ్రాన్స్‌లతో కూడా ఒప్పందాలు చేసుకున్నది. సమితి ఆధ్వర్యాన పెక్కు ఇతర దేశాలు సైతం త్వరలోనే రాకెట్ ప్రయోగ కేంద్రాన్ని వినియోగించుకున్నాయి.

సోవియట్ యూనియన్ సరఫరా చేసిన పెక్కు పనిముట్లు త్వరలో వినియోగించబడుతున్నాయి.

త్వరలోనుంచి భారత—సోవియట్ సహకారంతో కూడా కొన్ని ప్రయోగాలు జరిగాయి. ప్రస్తుతం ప్రతివారం ఒక సోవియట్ ఎం—100 వాతావరణ పరిశోధన రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు.

మాస్కోలో కుదిరిన ఒప్పందంపై భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. జి. కె. మీనన్, సోవియట్ విజ్ఞాన శాస్త్రాల అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం. వి. కాల్డిష్ సంతకాలు చేశారు.

నెల్లూరువద్ద పోలీసు వ్యాన్‌కు ప్రమాదం

ముగ్గురు పోలీసులకు గాయాలు

నెల్లూరు, మే 21 : ముఖ్యమంత్రి కారు వెంట ప్రయాణం చేస్తున్న పోలీసు గార్డు వ్యాన్ నెల్లూరుకు పైలుదూరంలో నేడు ప్రమాదానికి గురి అయింది.

పోలీసు వ్యాను గూడూరుమంచి, నెల్లూరు వస్తూ ఒక పెట్టుకు డీకొన్నది. ఈ సంఘటనలో గాయపడిన ముగ్గురు పోలీసులను నెల్లూరు ఆసుపత్రిలో చేర్చారు. పోలీసు వ్యాన్ దెబ్బతిన్నది. (స్వ.వి)

రాష్ట్రంలో అన్ని గ్రామాలకు 1973 నాటికి మంచినీటి సప్లై

ముఖ్యమంత్రి ప్రకటన: వాకాడువద్ద స్వర్ణముఖి రెగ్యులేటర్ పథకానికి శంకుస్థాపన

హైదరాబాదు, మే 21 : రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 1973 ఆగస్టు 15 నాటికి మంచి నీటి సరఫరా సౌకర్యాలు కలిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

చెన్నూరుజిల్లా వాకాడు గ్రామం వద్ద స్వర్ణముఖి నది పై రెగ్యులేటర్ పథకానికి మొన్న శంకుస్థాపనచేస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

భూ సంస్కరణలను ప్రస్తావించి మారుతున్న పరిస్థితులను భవిష్యములు అర్థం చేసుకోవాలని, పరిమితికి మించి వున్న అదనపు భూములను ఇష్ట పూర్వకంగా ఒదులుకోడానికి సిద్ధం కావాలని ఆయన ఉద్బోధించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ఇంకా యిలా పేర్కొన్నారు:

ప్రజల ఆవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలను రూపొందించుకోవాలి. సమాజములో సాంఘిక తదితర వ్యత్యాసాలను తొలగించడానికి పీలుగా శాంతియుత విప్లవం రావాలని నేను కోరుతున్నాను. ప్రజలందరికి సుఖ, సంతోషాలు కలిగించే సమాజం ఆవిర్భవించాలి. ప్రజలంతా కష్టాలలో భాగస్వాములైతే దాని ఫలితాలను అందరూ అనుభవించే అవకాశం వుంటుంది.

నూతనోత్తేజం దేశంలో వెల్లి విరుస్తున్నది. సమాజం నేడు మారుతున్న దశలవున్నది. దేశ పునర్నిర్మాణంలో పాల్గొంటున్న వారందరూ గతాన్ని మార్చుకుని మూతనోత్తేజంతో పని చేయాలి.

రాష్ట్ర పార్లమెంటు సభ్యుడు శ్రీ జనార్దన రెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు. శాసన సభ్యుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి కూడా ప్రసంగించారు.

విజయవాడ ఆడిటోరియం స్టేడియంలపై ప్రభుత్వ ఆసక్తి

ఆంధ్ర జింఖానా క్లబ్ వజ్రోత్సవ సభలో శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రకటన

విజయవాడ, మే 21: క్రీడలలో మన దేశం మన రాష్ట్రం కూడా ప్రపంచ స్థాయితో పోటీకుపట్టుచు చాలా వెనుకబడి వున్నది. రాష్ట్ర ప్రభుత్వం వీటి అభివృద్ధికై చాలా కట్టుదలతో వున్నది. యువజనులకు క్రీడలకు సంబంధించి రెండు మంత్రిత్వ శాఖలున్నాయి" అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న సాయంకాలం యిక్కడ ఆంధ్ర జింఖానా క్లబ్ వజ్రోత్సవాలను ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

జింఖానా క్లబ్ గత 60 ఏండ్లుగా చేస్తున్న సేవలను అభినందిస్తూ మంత్రి యిటువంటి క్లబ్‌లు క్రీడలకు సాంస్కృతిక కార్యక్రమాలకు సేవ చేయటంతో పాటు విధిగా సమాజదిక్సూచికి తోడ్పడే కార్యక్రమాలలో పాల్గొని సాంఘిక ప్రగతికి చేయూత నివ్వాలని సలహా యిచ్చారు.

విజయవాడ విషయం ప్రస్తావించి యీ పట్టణంలో యేచని తల పెట్టినా అది దుర్వ్యవహారాలు మధ్యలోనే ఆగిపోతూవుంటుంది. పుదుచేరిలో అతి ముఖ్యమైన స్టేడియం, ఆడిటోరియం, మ్యూజియమ్‌లున్నాయి. వీటి పునరుద్ధరణకై ప్రభుత్వం ఎంతో ఆసక్తి కలిగి వున్నది. వీటి మూడింటిలో ఏదో ఒక దానిని త్వరలోనే ఒక స్థితికి తేగలము అన్న విశ్వాసం మారున్నది" అని శ్రీ కృష్ణారావు హామీ యిచ్చారు. ఆడిటోరియం విషయంలో దేవాదాయశాఖ గ్రాంటుతో నిర్మించేటందుకు ఆ శాఖ మంత్రిమూర్తి రాజుగారితో చర్చిందాను. వారూ అంగీకరించారు. ఇది పరిశీలనలో వుంది. అలాగే స్టేడియం విషయం రాష్ట్ర మంత్రిమండలి కూడా యిటీవల చర్చించింది. దీనిని పూర్తి చేయగల కృషి. సత్ఫలితాలనిస్తగలదు అనిఆశిస్తున్నామని ఆయన వివరించారు.

ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ క్లబ్ చేస్తున్న క్రీడా సేవలను ప్రశంసించారు. అటు తరువాత మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు క్లబ్‌కు యిలోదివైన కేడు దోపిడం చేసి శ్రీ పి. యారాం కీ. శే. కె. యస్. ప్రకాశరావు చిత్రపటాలను ఆవిష్కరించారు. స్వాగతం ఎం. ఎల్. ఎ. శ్రీమతి సరోజిని ఆనందబాలు సావనీర్‌ను ఆవిష్కరించారు. విజయవాడ స్టేడియంలో క్రీడలకు బదులుగా సేద్యపూరా ఆకాశాలను పురపాలక జింఖానా మైదానంలో ఆటలకు మారుగా వ్యాపారాది ప్రదర్శనలు ఏర్పాటు చేయటం పట్ల విచారాన్ని వ్యక్తం చేశారు. తొలుత క్లబ్ కార్యదర్శి శ్రీ ఎం. సుబ్బారావు స్వాగతం పలికి క్లబ్ నివేదికను చదివారు. శ్రీ కె. శ్రీరామ మూర్తి వందన సమర్పణ చేశారు. తరువాత శ్రీ రాఘవ రచించిన జనకపుష్పరాగం నాటకాన్ని బహుమతి సమాప్తి వారు ప్రదర్శించారు. వజ్రోత్సవాలు నేడు కూడా జరుగుతాయి.

—:o:—

ప్రత్తి కార్పొరేషన్‌చే రాష్ట్రంలో ప్రత్తి కొనుగోలు

మంత్రి కాకాని వెంకటరత్నం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21: ఆంధ్రప్రదేశ్‌లో నిల్వజున్న ప్రత్తిని కొనుగోలు చేసి, రైతుల కష్టాలు తొలగించడానికి భారత ప్రత్తి కార్పొరేషన్ రాష్ట్ర ప్రత్తిమండలిలో ప్రవేశించిందని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్నటికడ్డ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఈ ఏడాది రాష్ట్రంలో ప్రత్తి కొనుగోలు దార్లు లేనందున కొందరు రైతులు కొందరు రైతులు తాతపాటి రాని ధరలకు అమ్ముకోవలసి వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర మండలిలో ప్రవేశించి ప్రస్తుతి ప్రత్తి అమ్ముకునే పరిస్థితి నివారించవలసిందని ప్రత్తి కార్పొరేషన్‌ను కోరడం జరిగింది. కర్నూలు జిల్లాలోని నంద్యాల, ఆదోని లోనూ, కృష్ణా జిల్లాలోని పెడ్రరులోనూ, గుంటూరులోనూ, ఒంగోలుజిల్లా పర్చూరులోను కొనుగోలు కేంద్రాలను కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.

అందువల్ల ప్రత్తి రైతులు నిరాశపడవలసిన పని లేదని, ప్రత్తి కార్పొరేషన్‌ద్వారా తమ ఉత్పత్తులు విక్రయించుకోవచ్చునని శ్రీ కాకాని వెంకటరత్నం తెలియజేశారు.

మీరు ఏమి చేస్తున్నా, ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు దానిని బాగుగా చేయుటలో మీకు సహాయపడుతుంది

మీ స్నానాల గదిలో మీరు గడ్డము బాగుగా చేసుకొనుటలో ఫిలిప్స్ సహాయపడుతుంది.

మీ వంటింట్లో మీరు బాగుగా వండుకొనుటలో ఫిలిప్స్ సహాయపడుతుంది.



మీ చదువుకొనే గదిలో ఫిలిప్స్ మీ కళ్ళకు సౌకర్యం కల్గిస్తుంది.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు 100 వాట్టుల బల్బుకంటె రెట్టింపు వెలుగును యిస్తుంది. ఈ వెలుగు చాల మంచిది, హాయి ప్రకాశవంతమైనది మరియు కళ్లను చెదరగొట్టకుండా చల్లగా ఉంటుంది. అయినా దానికయే కరెంటు ఖర్చు 40 వాట్టుల బల్బుకయే దానితో సమానము.

ఈ ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు యూనిట్టులో ఎక్కువ కాంతివంతమైన వెలుగును యిచ్చుటకు ఒక ఫిలిప్స్ TL 40 వాట్టుల ఫ్లూరసెంటు ల్యాంపు. పేరుగాంచిన ఫిలిప్స్ పోలియెస్టర్ బలాస్ట్, స్టార్టర్, స్టార్టర్ హోల్డర్ మరియు స్ప్రింగులుగల రోటార్ ల్యాంపు హోల్డర్లు ఉన్నాయి. దానిని అమర్చుకొనుట తేలిక. వాడుకలో పొదుపు. దానితో శ్రమ లేకుండా పనిచేసుకోవచ్చును.

నేడే ఫిలిప్స్ స్ట్రిప్‌లైటును అమర్చుకోండి. మీ యిల్లు, షాపు లేక వర్క్‌షాపులో అది దివ్యముగా ఉంటుంది.

ఫిలిప్స్ స్ట్రిప్‌లైటు
మీకు సగము ధరలో
రెట్టింపు వెలుగును యిస్తుంది

ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ PHL-1369

పెండ్యాల రాఘవరావు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం

వరంగల్లు, మే 21 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేతృత్వాన కాంగ్రెసు సంస్థ, కాంగ్రెసు ప్రభుత్వాలు సమాజములో పాతుకు పోయిన ఆర్థిక, సాంఘిక అసమానతలను నిర్మూలించడానికి చిత్తశుద్ధితో పథకాలను రూపొందించి అమలుకు కృషి చేస్తున్నారు కముక తాను కమ్యూనిస్టు పార్టీ నుండి కాంగ్రెసుపార్టీలో చేరుతున్నానని పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ పెండ్యాల రాఘవరావు మోదిగొండ గ్రామంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో ప్రకటించారు.

స్వీయ నియోజకవర్గం ఘనపురం గ్రామాలో పర్యటిస్తున్న పంచాయితీరాజ్య శాఖా మాత్యులు శ్రీ టి. హయగ్రీవాచారి వెంట శ్రీ రాఘవరావు ఉన్నారు

1952లో జరిగిన సాధారణ (ప్రథమ) ఎన్నికలలో వరంగల్లు పార్లమెంటు స్థానానికి, వరదన్నపేట, హనుమకొండ అసెంబ్లీ సీటానికు కమ్యూనిస్టుపార్టీ అభ్యరి గా పోటీ చేసి మూడు స్థానాలు గెల్చుకున్న వ్యక్తి శ్రీ పెండ్యాల రాఘవరావు అని తెలిసినదే

శ్రీ వి. గోపాలకృష్ణ మృతిపట్ల సంతాపం

చీరాల, మే 21 ఒంగోలు జి. ఎస్. టి డి. కంపెనీ సిబ్బంది, పనివారు శ్రీ వి. గోపాలకృష్ణ (పర్సనల్ ఆఫీసర్) మృతికి సంతాపం వ్యక్తపరిచారు శ్రీ గోపాలకృష్ణ రాష్ట్ర పతి శ్రీ వి. వి. గిరి అల్లుడు మేనేజరు శ్రీ డి. ఎం పెరైరా అధ్యక్షతన పనివారు సమావేశమై సంతాపం ప్రకటిస్తూ రెండు ముక్కలు మధురం పాటించారు (స్వ. వి.)

రాష్ట్రంలో పెక్కుచోట్ల హరిజన కాలనీల ఏర్పాటు

నల్గొండ, మే 21: నల్గొండ జిలా కలెక్టరు ఇన్‌చార్జి శ్రీ పి. పి. విలియమ్స్ అధ్యక్షతన బ్లాక్‌డెవలప్‌మెంటు అధికారుల, రెవిన్యూ డివిజనుల అధికారుల, సాంఘిక సంక్షేమ అధికారుల సమావేశం జరిగింది.

అనావృష్టి ప్రాంతాల సహాయ కార్యక్రమాలను, మంచి నీటి బావులు, హరిజన వాడల నిర్మాణం, మంచినీటి బావులలోతు చేయడం కార్యక్రమాలను సమావేశం వారు సమీక్షించారు.

రామన్నపేట, భోనగిరి తాలూకాలలో 96 గొట్టపు బావులను వ్యవసాయ పరిశ్రమల సంస్థ వారు త్రవ్వించారని ఇన్‌చార్జి జిల్లా కలెక్టరు చెప్పారు. నల్గొండ జిల్లాలో 75 హరిజన కాలనీల నిర్మాణం చేబూనారన్నారు. 1972 మే ఆఖరుకు 50 శాతం కాలనీల నిర్మాణాన్నీ పూర్తి కావాలన్నారు. మంచి నీటి బావులలోతు చేసే కార్యక్రమాన్ని బి. డి. ఒ. లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలన్నారు.

మోతుకూరు బ్లాకుకు మంచినీటికోసం రిగ్గు కావాలని సబ్—కలెక్టరు శ్రీ ఎ. ఎస్. తివారీ పేర్కొన్నారు.

నూతేపల్లిలో హరిజన కాలనీ

రాజోలు, మే 21 : తూర్పుగోదావరి జిల్లా కలెక్టరు శ్రీ లింగం మూలకొండయ్య పాత గన్నవరం పంచాయితీ సమితిలోని మామిడిపల్లి హరిజన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. తూర్పు గోదావరి జిల్లా హరిజన, గిరిజన సహకార సంఘం వారి పెట్టుబడి రు. 90 వేలతో 50 గృహములు నిర్మించారు బహిరంగసభకు సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. కలెక్టరు శ్రీ మూలకొండయ్య గ్రామ సర్పంచ్ శ్రీ ఆరుమిల్లి శ్రీరామ మూర్తి ఈ గృహముల నిర్మాణములో వచ్చిన నష్టమును భరించి నిరుపేదలకు సహాయ పడినందులకు కృతజ్ఞతల వంద నాలారు. శ్రీ నిమ్మగడ్డ ప్రసాద్ కృతజ్ఞతాభి వందనము లర్పించారు.

మామిడిపల్లి శివారు పల్లిపాలెంలో పంచాయితీ సమితి రు. 20 వేల వ్యయంతో నిర్మించిన పంటెనకు కలెక్టరు శ్రీ మూలకొండయ్య ప్రారంభోత్సవం చేశారు. నదీగర్భములో ఉన్న పల్లిపాలెం, యేనుగుపల్లి, గాజాలగుంట మొదలైన గ్రామములవారు వర్షాకాలములోనూ, వరదలొచ్చినలోనూ పరసరి రహదారి సౌకర్యము లేక ఇబ్బంది పడుచున్నారు. ఈ పంటెన ఉపయోగంగా ఉంటుంది. (స్వ.వి.)

కాట్రేనపాడు హరిజన కాలనీ

రాజోలు, మే 21: పాత గన్నవరం పంచాయితీ సమితిలోని కాట్రేనపాడు గ్రామములో నిర్మించబడిన హరిజన కాలనీకి పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. తూర్పు గోదావరి జిల్లా హరిజన, గిరిజన సహకార సంఘం రూ. 90 వేల వ్యయముతో మొత్తము 50 ఇళ్లు నిర్మించారని గ్రామ సర్పంచ్ శ్రీ ఆడబాల విజయరావు, జిల్లాపరిషత్ ఇంజనీరింగ్ సిబ్బంది ఈ కాలనీ నిర్మాణంలో ప్రశంసనీయమైన కృషి చేసిందని పంచాయితీ సమితి విస్తరణాధికారి శ్రీ వై. సత్యేశ్వరరావు కాలనీ నిర్మాణ నివేదికలో వివరించారు.

బహిరంగ సభకు తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేమెళ్ల తిరుపతి రావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ బోళ్ల సత్యనారాయణమూర్తి అతిథులకు స్వాగతమిచ్చారు. గ్రామసర్పంచ్ శ్రీ ఆడబాల విజయరావు సన్మాన పత్రము సమర్పించారు. రాజోలు నియోజకవర్గపు శాసనసభ్యులు శ్రీ బిక్కిన గోపాలకృష్ణారావు రాజోలు సమితి అధ్యక్షులు శ్రీ రుద్రరాజ భీమరాజు, మాజీ అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం, కొత్తపేట సమితి అధ్యక్షులు శ్రీ కోనూరి రామకృష్ణంరాజు వేదిక నలంకరించారు. (స్వ. వి.)

వెంటూరులో హరిజన కాలనీ

కపిలేశ్వరపురం, మే 21 : కపిలేశ్వరపురం సమితి వెంటూరులో తుపాను బాధితుల సహాయార్థం నిర్మించిన హరిజన కాలనీకి టూరిజం శాఖామంత్రి డా. సి. హెచ్. దేవానందరావు ప్రారంభోత్సవం చేశారు.

నాలుగువ్వల ఎకరాలలో 46 గృహాలతో పాటుశాల భవనంతోను కాలనీ ఏర్పాటయింది.

సబ్ కలెక్టర్ శ్రీ యు. కె. రాయ్ అధ్యక్షత వహించారు.

శ్రీ పి. అప్పలస్వామి స్వాగతం చెప్పారు.

బాలలకు విద్య నేర్పవలసిందిగా మంత్రి చెప్పారు. కాలనీలో నాటడానికి హరిజనులకు కొబ్బరిమొక్కలను యిస్తారని జిల్లా సహకార అధికారి శ్రీ జె. సుభాకరరావు చెప్పారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ కొండంరాజు, బి.డి.ఒ. శ్రీ సి. వెంకట్రావు, డి. పి. ఆర్. వో. శ్రీ బి. జగన్నాథరావు, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి. వి. కె. రామలింగేశ్వరరావు ఉత్సవ సభకు హాజరయారు.

శ్రీ దువ్వూరి లక్ష్మణమూర్తి వందన సమర్పణ చేశారు.

ఆడమిల్లి గ్రామంలో హరిజన కాలనీ

పిఠాపురం, మే 21 : దేవాదాయశాఖా మంత్రి శ్రీ సి. హెచ్. వి. పి. మూర్తిరాజు ఇప్పటికు పనిమీదపై అడమిల్లి గ్రామం హరిజనులకు, హరిజనేతరులకు కలిపి 62 గృహాలతో నిర్మాణమైన కాలనీకి ప్రారంభోత్సవం చేశారు. కాలనీకి హరిజన నాయకులైన శ్రీ సంజీవయ్య పేరు పెట్టినందుకు అభినందిస్తూ, మాటాతాగాదాలు, పోటీకలు లేకుండా ఐక్యతతో అభివృద్ధి పొందినందుకు గ్రామవాసులు కృషి చెయ్యాలని మంత్రి అన్నారు. చింతలపూడి సమితి అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ పెట్ట ప్రాంతాలలో తగినంత మంచినీటి సరఫరా లేక నీటి కరువు ఏర్పడిందని, కమక భూమి ఇస్తు, బుణాలు, ఇతర పన్నులు సమాళ్లమవాయిదా చేయాలని కోరారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ కె. వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. (స్వ.వి.)

———:o:———

కర్నూలు మునిసిపాల్టీలో పేడ్యాల్ కులాల ప్రాతినిధ్యం

కర్నూలు, మే 21 : కర్నూలు పురపాలక సంఘ సభ్యులు శ్రీ కె. నాగిరెడ్డి అధ్యక్షతన సమావేశమై కర్నూలు పట్టణంలోని 29 వార్డుల పరిశీలనను గురించి చర్చించారు.

కర్నూలు పురపాలక సంఘంలో సభ్యుల సంఖ్య 36 మంది. అందులో ఐదుగురు స్త్రీలు, నలుగురు షెడ్యూలు కులాల ప్రతినిధులు వుంటారు.

అయితే కర్నూలు పట్టణంలోని బి. సి. వ్యాయపుల ప్రాంతానికి ఒక మహిళా స్థానాన్ని ప్రభుత్వం కేటాయించివుంటే, పురపాలక సంఘ సభ్యులు ఆ ప్రాంతంలో షెడ్యూల్డు కులాలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

అంతకుముందు కర్నూలు శాసన సభ్యుడు శ్రీ పి. రహిమాన్‌ఖాన్ కొవ్వుల సభ్యులుగా ప్రమాణం చేశారు. (స్వ.వి.)



సైకిళ్లపై ప్రపంచ పర్యటన సాగిస్తున్న నలుగురు బాంగ్లాదేశ్ యువకులు గత సోమవారంనాడు న్యూఢిల్లీ చేరినప్పటి చిత్రం.

ఏటా శ్రీ సంజీవయ్య జయంతి జరపాలి

చిత్తూరు సంతాప సభ తీర్మానం

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, మే 21 : కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతిని ప్రతి సంవత్సరం జరుపాలనికోరుతూ గతమంగళవారం ఇక్కడ రంగవాధ కాంగ్రెస్ సభవనంలో జరిగిన సంతాపసభ తీర్మానించింది.

శాసన సభ్యుడు శ్రీ డి. ఆంజనేయులు నాయుడు అధ్యక్షత వహించిన యీ సభకు జిల్లాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు శ్రీ ఘటికా చలపతిరాజు, శ్రీ పి. బాలప్పగారు, బి. పాత్యం, శాసన సభ్యులు శ్రీ మునస్వామి, శ్రీ కె. పిద్దయ్యనాయుడు, శ్రీ ఎస్. కేశవులు నాయుడు, జిల్లా హరిజన నాయకుడు శ్రీ ఎ. మాణిక్యం, జిల్లాయువజన కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ టి. సి. గోవిందరాజులునాయుడు, శ్రీ డి.రఘుపతి, పట్టణ కాంగ్రెసు కార్యదర్శి టి. ఎస్. రంగన్, పట్టణ యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యల్. శ్రీహరి, చిత్తూరు మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కె. ం. ఎర్రయ్య, శ్రీ బాడాల కృష్ణమూర్తిరావు, శ్రీ కె. బాలకృష్ణారెడ్డి, శ్రీ కె. సభా, శ్రీ కె. సిద్ధయ్య మూర్తి, శ్రీ బి. నరసింహగుప్త, వి. ఆయ్యాస్వామిరెడ్డి, బి. పట్టాభి, గంగాధరం, వారాయణస్వామి మరియు పట్టణ కాంగ్రెసు కార్యకర్తలు హాజరైనారు.

సభను శ్రీ పి. బాలప్ప ప్రారంభించారు. శ్రీ డి. ఆంజనేయులునాయుడు మాట్లాడుతూ, శ్రీ సంజీవయ్య మృతి దేశానికితీరని లోటు అన్నారు. శ్రీ కె. సిద్ధయ్యనాయుడు శ్రీ సంజీవయ్యగారి వలె యింత చిన్నవయస్సులోనేఉన్నతపదవులను అధిష్టించిన వారెవ్వరూ లేరని, యింతచిన్న వయస్సులోనే మరణించిన వారుకూడా ఎవ్వరూ లేరని అన్నారు. మంచి నక్క, రాజకీయ చేత్త, విద్యావేత్త అయిన మన నాయకుడు శ్రీ సంజీవయ్య మృతి పార్టీకి దేశానికి ఎంతో నష్టమని అన్నారు. శ్రీ ఘటికా చలపతిరావు మాట్లాడుతూ శ్రీ సంజీవయ్య పేదవర్గాలకి ఎంతో కృషి చేశారన్నారు.

శ్రీ బాడాల కృష్ణమూర్తి శ్రీ సంజీవయ్య పార్టీ కార్యక్రమాలను ఎంతో చాకచక్యంగా నిర్వహించగలిగినవారన్నారు. మునిసిపల్ కౌన్సిలర్లు శ్రీ కె. ఎం. ఎర్రయ్య శ్రీ సంజీవయ్యగారి జ్ఞాపకార్థముగా తపాలాబిళ్ళలను ప్రభుత్వం వెంటనే ప్రవేశ పెట్టాలని కోరారు. బి.పాత్యం, శాసనసభ్యులు శ్రీఎం.మునస్వామి తాయులపేరు రత్నాన్ని మనం కోల్పోయామన్నారు. శ్రీ ఎ. మాణిక్యం పీడిత ప్రజల నాయకుని పరిపాలనాదక్షుణ్ణి దేశం కోల్పోయిందన్నారు. శ్రియుతులు పి. వి. సిద్ధయ్య మూర్తి, వెంకటరెడ్డి, ఎల్. శ్రీహరి, ఎస్. కేశవులునాయుడు కూడా ప్రసంగించారు.

శ్రీ సంజీవయ్య మృతికి తీవ్రసంతాపమును తెలియజేస్తూ శ్రీ పి. బాలప్ప ప్రతిపాదించిన తీర్మానమును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ సంజీవయ్య జయంతిని జరిపేందుకు సభ నిర్ణయించింది. శ్రీ సంజీవయ్య మృతి పట్ల సంతాప సూచకంగా గత మంగళవారం నాడు పట్టణంలో ఆయన చాయాపటముతో మరుసంగా పెద్దవూరేగింపు జరిపారు.

చెన్నూరులో

కోవూరు తాలూకా చెన్నూరులో యువజన మండలి ఆధ్వర్యమున, శ్రీ వి. వెంకటసుబ్బయ్య అధ్యక్షతన సంతాపసభ జరిగింది. శ్రీ రేపూరు ఆనంతపద్మనాభరావు శతితరులు ప్రసంగించారు. శ్రీ సంజీవయ్య కుటుంబానికి సానుభూతిని చెప్పడమే తీర్మానించారు. శ్రీ ఎస్. కె. మస్తాన్ వందన సమర్పణ చేశారు.

వెంకటాచలం సమితి సంతాపం

వెంకటాచలం, మే 21 : శ్రీ డి. సంజీవయ్య మృతికి సంతాపమును వెల్లడిస్తూ ఆయన ఆత్మశాంతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వెంకటాచలం పంచాయితీ సమితి సమావేశం యిటీవల తీర్మానించింది. సభ్యులలతా రేగి నల్పాని రెండు నిముషాలు మౌనంపాటించారు.

సంజీవయ్య మృతికి ఒంగోలులో సంతాపం

ఒంగోలు, మే 21 : ఒంగోలుజిల్లా పట్టణ కాంగ్రెసు సంఘంవారి ఆధ్వర్యంలో శ్రీ దామోదరం సంజీవయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తపరచడానికి సభ జరిగింది. మునిసిపల్ వైస్ చైర్మెన్ శ్రీ మహమ్మద్‌ఖాసిమ్‌సాహెబ్ అధ్యక్షత వహించారు. శ్రియుతులు కె. రామలింగారెడ్డి ఒంగోలు (సమితి మాజీఅధ్యక్షులు), వి. సి. కేశవరావు, ఎ. వి. సుబ్బారావు, టి. వెంకటేశ్వరరెడ్డి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ సంజీవయ్య సేవలను ప్రస్తుతించి జోహారులు అర్పించారు.

సంజీవయ్య మృతిపట్ల సంతాపం వ్యక్తపరుచుస్తూ తీర్మానం చేశారు. (స్వ.వి.)

యాదవ సంఘం సంతాపం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : ఆంధ్రప్రదేశ్ యాదవ అహీర్ సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తపరుచుస్తూ తీర్మానించారు. తూర్పు నూరేడ్చెల్లిలోని కేసరి హనుమాన్ మందిర్‌లో జరిగిన ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రుక్మన్‌లాల్ యాదవ్ అధ్యక్షత వహించారు.

నగరపాలక సంస్థ సి యు సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ రాజలింగయ్య యాదవ్‌మృతికి సంతాపం తెలియచ్చుతూ మంత్రి తీర్మానం ఆమోదించారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ రాజలింగయ్య యాదవ్ సేవలను ప్రస్తుతించి వారి స్మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వర్షశ్రీ ఎం. గజేశ్ రావ్ యాదవ్. జె. కె. లాల్ యాదవ్. ఎ. యాదగిరియాదవ్. కె. తులసీరావ్ యాదవ్. బి. ఎస్. రాజసింగ్ యాదవ్. ఎస్. తులసీరావ్ యాదవ్ ప్రభృతులు ప్రసంగించారు.

రజక సంఘం

విజయవాడ, మే 21: అఖిలభారతకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్యగారి అకాలమరణమునకు ఆంధ్రప్రదేశ్ రజక జన సేవా సంఘంవారు చింతించుచూ వారి మరణము దేశములో ప్రస్తుతము జరుగుచున్న వెనకబడిన తరగతుల అభ్యున్నతికి తీరని లోటని తమ సంతాపమును తెలియజేశారు.

చీరాలలో శ్రీ సంజీవయ్య కాంస్య విగ్రహం

చీరాల, మే 21 : అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కారంచేడు గేటు వద్ద బహిరంగ సభ జరిగింది. శ్రీయుతులు మద్దెల రామమూర్తి, సలగల బెంజిమన్, గొట్టిపాటి ఆనందరావులు శ్రీ సంజీవయ్య పేదవారి ఉద్ధరణకు చేసిన కృషిని ప్రశంసించారు.

సభవారు అమోదించిన రీతిగా, సంజీవయ్య కాంస్య విగ్రహాన్ని చీరాల కార్మిక వాడలో నెలకొల్పుటానికి అన్ని విధముల సహాయ పడగలనని సభాధ్యక్షులు, మున్సిపల్ చైర్మెన్ శ్రీ వడ్డె నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. (స్వ. వి.)

హరిజన సంక్షేమ సంఘం సంతాపం

విజయవాడ, మే 21 : స్థానిక హరిజన హరిజన క్రిస్టియన్, దళిత జన సంక్షేమ సంఘంవారి ఆధ్వర్యాన శ్రీ దామోదరం సంజీవయ్య ఆకాల మరణానికి సంతాప సభ జరిపారు. సమావేశానికి హరిజన్, హరిజన్ క్రిస్టియన్, దళిత జన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ విశ్వనాథపల్లి సోమసుందరం అధ్యక్షత వహించారు. సభలో శ్రీ సంజీవయ్యగారి గుణగణాల్ని, కార్యదీక్షను కొనియాడుతూ, ఆయనకు అంజలి సమర్పిస్తూ శ్రీయుతులు ఎం. ఇన్నయ్య, పి హెచ్. బిజయ్య, ఎస్. శ్రీనివాసరావు, డి. భూషణం, వి. బాబూరావు, పి. ప్రభాకరరావు, కె. ఆదాము ప్రసంగించారు. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించారు.

శ్రీ జి. శ్రీరాములు నాయుడు

శ్రీకాకుళం, మే 21 : అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య అకాల మరణంపట్ల జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జి. శ్రీరాములు నాయుడు వివారం వ్యక్తపరచారు. శ్రీ సంజీవయ్య మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు.

శ్రీకాకుళం వర్తక సంఘంవారు తమ సంతాపం వ్యక్తపరచారు. (స్వ. వి)

శ్రీ డి. రాజగోపాలరెడ్డి

ప్రజల మన్ననల పొందిన వ్యక్తి శ్రీ సంజీవయ్య అని దర్శి నియోజకవర్గం శాసన సభ్యుడు శ్రీ డి. రాజగోపాలరెడ్డి తమ సంతాపం వ్యక్తపరుచుస్తూ పేర్కొన్నారు. శ్రీ సంజీవయ్య కుటుంబం వారికి సానుభూతిని తెలియజేశారు.

శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య

శ్రీ సంజీవయ్య నిస్వార్థ ప్రజాసేవకుడు, స్నేహశీలి. ఆయన లేని లోటు తీర్చరానిది అని శాసన మండలి సభ్యులు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య తమ సంతాపం వ్యక్తపరుచుస్తూ పేర్కొన్నారు.

విముక్త, సంచార జాతులకు ఇళ్ల స్థలాలు: గృహ వసతి

గుంటూరు జిల్లా కాంగ్రెసుసంఘం తీర్మానం

గుంటూరు, మే 21: గుంటూరు జిల్లాలో దాదాపు మూడు లక్షల జనాభాగల విముక్త, సంచార జాతుల వారికి యిండ్లు స్థలములు ప్రాతిపదికగా విధులను కేటాయించే నిర్వాటం గిరిజన శాఖ ద్వారా చేయించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా లేబర్ కాంగ్రెసు సంఘంవారు తీర్మానించారు.

గుంటూరు జిల్లాలో అనువైన స్థలం అందుబాటులో గల చోట పాల ప్రాతిపదికను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం వారిని కోరారు.

శ్రమతులు చెల్లించవలసిన బకాయిలను వెంటనే యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

విజయవాడ—పద్రావ్ రైల్వేలైను విద్యుదీకరణకు సంబంధించిన కార్యాలయాలను, నల్కుపాలులను గ్రష్ణా కెనాల్, కొలనుకొండ ప్రాంతములో ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. గుంటూరు కాలనీకు వెంటనే నీరు పంపిణీ చేయవలసిందిగా కోరారు.

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం రైతులపై పెనాల్టీ రద్దు చేయాలని కోరారు.

ఆహార ధాన్యాల ధరల స్థిరీకరణకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్య తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య అకాలమరణానికి సంతాపం వ్యక్తపరుచుస్తూ తీర్మానించారు.

సమావేశానికి జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. నజార్ అధ్యక్షత వహించారు.

జిల్లా కాంగ్రెసు ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి జిల్లాలోని శాసనసభ్యులు, సమితి అధ్యక్షులు (కాంగ్రెసు) ప్రతిఒక్కరు నెలకు నూరు రూపాయలు సమాయం తాత్కాలికంగా యివ్వవలసిందిగా కోరారు.

———:o:———

తిరుపతిలో అగ్నిప్రమాదం

190 పూరిళ్లు దగ్ధం

తిరుపతి, మే 21 : తిరుపతిలోని గిరిపురంలో నిన్నర్రాత్రి పేదలు నివసించే ప్రాంతంలో అగ్ని ప్రమాదం సంభవించి 190 పూరిళ్లు దగ్ధమైనవి.

అస్తి నష్టం 180 వేల రూపాయలని అధికారుల అంచనా, కాని ఇళ్లు కాలిపోయిన వారందరూ సర్వస్వాన్ని కోల్పోయారు. స్వల్పంగా గాయపడిన ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చారు.

తిరుపతి లయన్స్ క్లబ్‌వారు నిరాశ్రయులైన వెయ్యి మందికి నేటి మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేశారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు : మే 22 సోమవారం మంచిది. 23 మంగళవారం మంచిది.

ప్రయాణాలకు : మే 22 సోమవారం—తిథి మంచిది. నక్షత్రం సామ్యాం త్రివత్సయోగం మంచిది. 23 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిది. సామ్యయోగం మంచిది.

(వర్జ్యములను, దుర్ముహూర్తమును గమనించవలెను).

జన్మదినఫలం : మే 22—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో కొన్ని పనులు సులువుగా నెరవేరినా, మరి కొన్నింటిలో శ్రమ కలుగుతుంది. అకారణంగా సన్నిహితులతో మాటపట్టింపులు రావచ్చును. ఉద్యోగంలో మార్పుల నిమిత్తం ప్రయత్నం చేయడానికి యిది సమయంకాదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతికూల సంచలనం పెరుగుతుంది. మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది. కాని సంతానానికి అనారోగ్యం చేయవచ్చును. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. విద్యార్థులు శ్రమ మీద కృతార్థులు కావచ్చును.

22-5-72 సోమవారం

శ్రీ సం. 1894 జ్యేష్ఠమాసం 1

మేషం

కొన్ని వ్యవహారాల్లో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. కృత్తిక నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో పరిణతం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం

మీకు మునుముందు ఉపయోగించి గల సరియైనవి నిర్వడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలించగలవు. పుబ్బా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య

ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

అన్ని వ్యవహారాల్లోను వ్యతిరేక పరిస్థితి నిర్వడుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధిక వ్యయం అరుగుతుంది. స్వాతినక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహసముతో కూడినవ్యవహారాలు లాభిస్తాయి. మానవ విషయాలనుతెల్సుకొంటారు. అనూరాధానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం

ఇది వరకు మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు

కుంభం

ఈ దినం మీ ప్రయత్నాలకు అనుకూలం వస్తాయి. ఉద్యోగంలో మెప్పుకు తగిన కార్యభారాన్ని వహిస్తారు. అనవసరమైన వ్యయం జరుగుతుంది. శతభిషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసిద్ధి చేయగలరు. రేవతి నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

—మహేష్

సమస్యల పరిష్కారానికి ఆందోళన

పొన్నూరు కిరాణా వర్తకుల సంఘం విజ్ఞప్తి

పొన్నూరు, మే 21 : వర్తకులు నీతి నిజాయితీలకు యితరులకు తీసిపోరని, చట్టాల వల్ల ఎదురయే చిక్కుల ఎదుర్కొనడానికి ఎట్టి త్యాగాలయినా చేయడానికి వెనుకాడరాదని పొన్నూరు కిరాణా వర్తకుల సంఘంవారు వర్తకులకు విజ్ఞప్తి చేస్తూ పేర్కొన్నారు.

తమకు జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడానికి వారానికిగాని పదిహేను రోజులకు గాని నిర్ణీత తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ చట్టంలో ఉన్న లోపాలను తెలుపడానికి నిరవధిక సమ్మె హర్తాల్ జరుపాలని కూడా వారువిజ్ఞప్తి చేశారు. రక్షణ కల్పించబడేవరకు సమ్మె, పికెటింగు అవసరమైతే నిరాహారదీక్ష కూడా జరుపవలసి ఉంటుందన్నారు. ఆహార కల్తీ నిరోధక చట్టంలోని సాధక బాధకాలను వివరించారు.

వర్తకులందరు కలిసి కట్టుగా ఈ కార్య సాధనకు ముందుకువచ్చినందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు. కోర్కెల సాధించేవరకు ఉద్యమం సాగించవలసిందిగా కోరారు.

అన్ని సంఘాలవారు సమావేశాలు జరిపి కోర్కెల విషయమై రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు, జిల్లా కలెక్టరులకు వివరించవలసిందిగా కోరారు.

———:o:———

పసర్లపురం కాల్వకు వంతెననిర్మాణం

పాలకొల్లు, మే 21 : పాలకొల్లులో నరసాపురం కాల్వకు లాకు వద్ద వంతెనకు మంత్రి శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు శంకుస్థాపన చేశారు. రు. 6 లక్షల వ్యయములో ఆరు మాసములలో నిర్మాణం పూర్తి చేయుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బహిరంగ సభకు శ్రీ చేగొండి హరిరామ జోగయ్య ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెసు తరపున స్వాగత పత్రము సమర్పించారు. పాలా గ్రామముల నుండి మంచినీటి కొరతను గురించి విన్నపములు వచ్చినాయి. సభలో మంత

ఆదాయం, శిస్తులపై పరిమితి విధించాలి

ఎఐసిసికి అధికార తీర్మానం

న్యూఢిల్లీ, మే 21: ఆదాయం పైనా, శిస్తులపైనా పరిమితి విధించాలని కోరే అధికార తీర్మానానికి సంబంధించిన నోటీసు వచ్చే ఎ.ఐ.సి.సి.కి ఇవ్వబడింది.

దీనిపై శ్రీ మణిరామ్ కాంచన్ (యు.పి) సంతకం చేశారు. పరిమితి శాసనాలలో అస్పష్టతలు అనేక మినహాయింపులు చేసిన దృష్ట్యా ఈ తీర్మానం అవసరమని శ్రీ కాంచన్‌తెలిపారు.

ఐ. సి. ఎస్., ఐ. ఎ. ఎస్. అధికారుల స్థానంలో నిపుణులను నియమించాలన్న తీర్మానాని కూడా ఆయన నోటీసు ఇచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో దక్కార ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని మరొక తీర్మానంలో కోరారు.

—o:o—

పెనుకొండ రైల్వే ప్రమాదంపై మెజిస్టీరియల్ దర్యాప్తు

అనంతపురం, మే 21 : ఏప్రిల్ 25—26 తేదీరాత్రి పెనుకొండ సమీపంలో సంభవించిన రైల్వే ప్రమాదంపై మేజిస్ట్రీరియల్ దర్యాప్తుకు ఉత్తర్వు చేశారు.

మే 29 నుండి 31 వరకు పెనుకొండవద్ద దర్యాప్తు జరుగుతుంది. సంబంధం ల రైల్వే అధికారులను పిలిపిస్తారు.

నిక్సన్ ఆస్ట్రియా రాక

సాల్జ్‌బర్గ్ విమానాశ్రయంలో పెద్ద ఎత్తున వ్యతిరేక ప్రదర్శనలు: పోలీసుల లాటీఛార్జి

సాల్జ్‌బర్గ్, ఆస్ట్రియా, మే 21 :— సోవియెట్ నాయకులలో చర్చలు జరిపేందుకు మాస్కో వెడుతూ అమెరికా అధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ గతరాత్రి ఇక్కడకు వచ్చారు. ఆయన ఆయన పరివారం ఇక్కడ 36 గంటల పేపు ఉంటారు.

శ్రీ నిక్సన్ వాషింగ్టన్ నుంచి బయల్దేరే ముందు ఒక ప్రకటన చేస్తూ, తాను "ఈ వాటి పరాక్ష శీక్షకలను" కోరడం లేదని, రేపటి శాంతి కోసం మంచి అవకాశాన్ని అభిలషిస్తున్నానని అన్నారు. వాషింగ్టన్‌లో బయల్దేరిన తర్వాత 8 గంటలకు శ్రీ నిక్సన్ ఆయన బృందం ఆస్ట్రియన్ ఆల్ప్స్ పర్వతప్రాంతంలో మణిపోరం వంటిదయిన ఈ పురాతన నగరానికి చేరుకొన్నారు. శ్రీ నిక్సన్ క్లైస్విస్‌కోటలో బసచేస్తున్నారు.

శ్రీ నిక్సన్ విమానాశ్రయంలో దిగినప్పుడు వాతావరణం అంత సజావుగాలేదు. విమానాశ్రయం బయట యుద్ధ వ్యతిరేకులు అనేక మంది గుమికూడి "నిక్సన్ హంతకుడు" అనే నినాదాలతో ప్రదర్శనలు జరిపారు.

అధ్యక్షుడు నిక్సన్, ఆయన పత్నీమణి పాట్ దరహాసవదనాలతో "స్పిరిట్ ఆఫ్ 76" విమానంలో మాస్కో నుంచి క్రిందకు దిగారు. ఆస్ట్రియా ప్రధాని బ్రూనో క్రియస్కీ, విదేశాంగ మంత్రి డాక్టర్ రుడాల్ ఇర్చ్ స్కాలాగర్‌లు వారికి స్వాగతం పలికారు.

అధ్యక్షుడు నిక్సన్ మాస్కోలో సోవియెట్ నాయకులలో జరుపవలసిన అధినాయక చర్చలకు సన్నాహాలుచ్యే ప్రయత్నంలో వాషింగ్టన్‌లో బయల్దేరినది మొదలు ఇక్కడ దిగేవరకు 14 రహస్య సమాచార గ్రంథాలను అధ్యయనం చేశారు. అందుచేత ఆయన ముఖంలో కొంత బడలిక కన్పించింది. అయితే నిక్సన్ ఆయన సతీమణి చాలా ఉల్లాసంగా ఉన్నారు. అధ్యక్షునితో పాటు స్పిరిట్ ఆఫ్ 76 జెట్ విమానంలో ప్రయాణం చేస్తున్న ఉన్నత సహోదారులు డాక్టర్ హెన్రీ కిసింగర్, విదేశాంగమంత్రి రోజర్స్‌లు క్రెమ్లిన్ సమావేశంలో కొంత పురోగతి సాధ్యమని జోస్యం చెప్పారు.

అధ్యక్షుని విమానం 8 నిముషాలు ఆలస్యంగా దిగింది. విమానాశ్రయం నుంచి ప్రదర్శకులను ఖాళీ చేయడానికి పీలుగా కావాలని విమా

(మిగతా 2 వ పేజీలో)

నిక్సన్ రాకకోసం మాస్కో నిరీక్షణ

మాస్కో, మే 21 : అమెరికా అధ్యక్షుడు నిక్సన్ రాక కోసం మాస్కో నగరం నిరీక్షిస్తోంది. సోవియెట్ రాజధాని నగరంలో తొలి అధినాయక సమావేశంలో పాల్గొనేందుకు శ్రీ నిక్సన్ రేపు ఇక్కడకు వస్తున్నారు.

ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి కీలకమయిన ఆయుధాలను పరిమితి చేయడం, వాణిజ్య, ఆర్థిక రంగాలలో రోదసీ పరిశోధకలో సహకరించుకొనడం మొదలయిన వాటికి ప్రాతిపదిక కాగల సూత్రాలపై సంయుక్త ప్రకటన ఒకటి రాగలదనిభావించబడుతోంది.

వియత్నాం, పశ్చిమాసియా సమస్యలపై అధినాయక సభలో గట్టి సంభాషణలు జరుగగలవనుకొంటున్నారు.

వియత్నాం నుంచి వైదొలగడానికి పశ్చిమాసియాలో సంబంధాలను సదర్థుబాటు చేసుకోడానికి సంసిద్ధతను తెలపడం ద్వారా తన పరువు కాపాడకోవచ్చునని అమెరికా ఆశిస్తున్నట్లయితే, మాస్కో మాత్రంఎలాంటి మినహాయింపులు ఇవ్వబోదని తెలుస్తోంది.

టీచర్ల పిల్లలకు ఉపకార వేతనాలు

ఏడు 500 మందికి మంజూరు

న్యూఢిల్లీ, మే 21 : 1972—73 విద్యా సంవత్సరం ప్రాథమిక, సెకండరీ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయుల పిల్లలకు విద్యాసాంకేతిక సంక్షేమ మంత్రిత్వ శాఖవారు 500 ఉపకార వేతనాలను మంజూరు చేస్తారు.

ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఎస్. ఎస్. సి. పరీక్షలోగాని పి. యు. సి. పరీక్షలోగాని కనీసం 60 శాతం మార్కులు తెచ్చుకొన్నవారికి ఈ ఉపకార వేతనాలు లభిస్తాయి.

వేదాధ్యయనానికి రు. 1 లక్ష కేటాయింపు

దేవాదాయ కమిషనర్ వెల్లడి: పర్ణశాల దేవాలయం పునర్నిర్మాణానికి కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : వేదాధ్యయనాన్ని ప్రోత్సహించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోను ఈ ఏడు వినూత్న పథకాన్ని అమలు జరుపు తున్నారు. ఇలాంటి పథకం భారత దేశంలోనే మొదటిదిగా చెప్పబడుతోంది.

ఈ పథకం అమలుకు ఈ ఏడాది ఉమ్మడి సంక్షేమ నిధి నుంచి లక్ష రూపాయలను కేటాయించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. వాసుదేవ రావు ఈ విషయాన్ని నేడిక్కడ తెలియజేస్తూ అధ్యాపకులకు విద్యార్థులకు అధికార, అనధికార ప్రోత్సాహం లేక పోవడం వల్ల వేదాధ్యయనం పట్ల ఆసక్తి తగ్గిపోయిన దన్నారు. అందుచేత ప్రస్తుతానికి 60 మంది బాలురకు సంప్రదాయ పద్ధతిలో వేదాలను బోధించడానికి 50 మంది అధ్యాపకులను ప్రభుత్వం నియమించినదని ఆయన వెల్లడించారు. తమ శాఖ ప్రతి అధ్యాపకునికి 100 రూపాయలను విద్యార్థికి 40 రూపాయలను అధ్యయనం పూర్తి అయ్యేవరకు చెల్లిస్తుందని ఆయన చెప్పారు.

1969 ఏప్రిల్‌లో భూకంపం వచ్చినప్పుడు నేలమట్టమయిన పర్ణశాల దేవాలయాన్ని పునర్నిర్మించడం జరుగు తుందని 1971 ఏప్రిల్‌లో దీని కోసం 80 వేల రూపాయలను ప్రాగు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

శ్రీరామనవమి రోజున లక్షమందిభక్తులు కూర్చోడానికి వీలుగా ఎనిమిది లక్షల రూపాయల ఖర్చులో భద్రాచలంలో రామనవమి కళ్యాణ మండపాన్ని నిర్మించడానికి సంబంధించిన పథకాన్ని రామ మంజూరు చేశామని సమీక్షా, ప్లానింగ్ పట్టణ ప్రణాళిక డైరెక్టర్ శ్రీ జి. వెంకటరామిరెడ్డి తదుపరి చేశారని, పథకం మొదటి దశ వచ్చే సంవత్సరానికి పూర్తి అవుతుందని ఆయన అన్నారు.

భద్రాచలం దేవస్థానానికి నిధులు లేనందువల్ల తిరుపతి తిరుమల దేవస్థానం నుంచి 8 లక్షల రూపాయలను అప్పనరం దేవస్థానం నుంచి వాలుగు లక్షల రూపాయలను ఋణాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. చిత్రకూటం మంటపానికి రు 5.7 లక్షల రూపాయలను ఖర్చు బెట్ట నున్నట్లు ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, మే 21 : మాజీ—సైనికులలో పారిశ్రామికమైన చొరవను కలిగించడానికి లఘు పరిశ్రమల ద్వారా ఉన్న అవకాశాలు వివరించేపథకంఒకటి కేంద్రంతయారుచేసింది.

జనసంఘ్‌లో చీలిక పరిస్థితిలేదు

కొచ్చిన్, మే 21 : జనసంఘంలో చీలికవచ్చే పరిస్థితులు తలయెత్త లేదని పార్టీ ఉపాధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ భాయ్ మహావీర్ నేడు ఇచ్చట అన్నారు. పార్టీ నాయకత్వంపై మాజీ ఎం. పి. పార్టీ నాయకులలో ఒకరయిన ఎం. ఎల్. సోంతీ చేసిన ప్రకటనపై ఆయన ఆశ్చర్యం వెలిబుచ్చారు.

శ్రీ సోంతీ కోరుతున్నదేమిటో తమకు తెలియటం లేదని శ్రీ మహావీర్ అన్నారు. ఇప్పటికీ కూడా జనసంఘం యువకుల పార్టీయేనని ఆయన అన్నారు. శ్రీ సోంతీ ఎంతయినా కష్టపడి పార్టీ పనిచేయవచ్చు. అయితే ఆయన కొంచెం ఉద్రేక స్వభావం కలవాడు అని శ్రీ మహావీర్ అన్నారు.

జీతాలపై గరిష్ఠ పరిమితి

(1వ పేజీ తరువాయి)

పత్రం సమర్పించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ డి. సుదర్శనరావు తమ నివేదిక సమర్పిస్తూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పదవి నుంచి మెకానికల్ పోర్మన్‌కు ప్రమోషన్ పొందే నిమిత్తం పరీక్ష వ్రాయ కావాలి అంటున్నారు అని, అది ఉండరాదని సంఘంవారు ఆందోళన చేస్తున్నారని, యీ విషయంలో విజయం రాగలదన్న ఆశ గలదని పేర్కొన్నారు. సంఘం వారు గత సంవత్సరం సాధించిన సత్ఫలితాలను సమీక్షించారు.

శ్రీ ఎం. పి. వి. అనంత (డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్సు) ప్రసంగిస్తూ ప్రయాణికుల సౌకర్యములనేవి ప్రధాన లక్ష్యంగా ఆర్. టి. సి. సిబ్బంది పని చేసినప్పుడే కార్పొరేషన్ వృద్ధి పొందగలదని పేర్కొన్నారు.

ఈ మహోత్సవాలకు 250 మంది సూపర్ వైజర్‌లు రాష్ట్రం నలుమూలల నుంచి హాజరైనారు. సూపర్‌వైజర్‌ల సంఘాధ్యక్షుల శ్రీ ఎస్. వి. కుమారస్వామి తమ ప్రసంగంలో ప్రభుత్వంయొక్క ఆర్.టి.సి. యాజమాన్యం యొక్క ప్రధాన లక్ష్యం ప్రయాణికుల సౌకర్యాలతోపాటు సిబ్బంది సౌఖ్యం కూడా నన్న విషయం తమ ఆకాంక్షగా పేర్కొన్నారు.

సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వి. హెచ్. బెనర్జీ వందన సమర్పణ చేశారు.

తమిళనాడుచే రక్షణ నిధికి రు 6 కోట్లు సమర్పణ

మద్రాసులో ప్రధాని స్వీకారం

మద్రాసు, మే 21 : జాతీయ రక్షణనిధికి తమిళనాడు విరాళంగా ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి 6 కోట్ల రూపాయలను చెక్కును ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నేడు అందజేశారు.

ఈ ఉదయం బకింగ్ హామ్ గ్రౌండ్స్‌లో-రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సభలో ఈ చెక్కును ప్రధానికి సమర్పించారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పటికీ ఈ సభకు ప్రజలు విశేషంగా వచ్చారు. తమిళనాడు గవర్నర్ శ్రీ కె. కె. షా ఈ సభకు అధ్యక్షత వహించారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం జరిగిన తర్వాత శ్రీమతి గాంధి మద్రాసు రావడం ఇదే ప్రథమం.

శ్రీమతి గాంధి మాట్లాడుతూ భారత దేశం ఒక పెద్ద కుటుంబమంటూ, సమిష్టి కృషి చేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇందువల్ల దేశం ఎదుర్కొనేవిక్కట్లు తగ్గగలవనీ, బలంలో జాతి ముందుకు పోగలదనీ అన్నారు. సహకార భావం, బలహీనులకు తక్కువ సౌకర్యాలు గలవారికి, ఖరాబ్దాల తరబడి ప్రత్యేక చిక్కులకు, కష్టాలకు గురయిన వారికి ప్రత్యేక సహాయం చేయాలన్న భావం ఉంటేనే మనం సైన్య పేర్కొన్న లక్ష్యాన్ని సాధించగలమనీ అన్నారు.

దేశాన్ని ఆర్థికంగా పటిష్ఠం చేయగలమని ప్రజలు ఎవరికి వారు ప్రతిజ్ఞ తీసికోవాలంటూ, దేశాభివృద్ధికి అవరోధంగా ఉన్న పాతకాలపు ఆలోచనలు, భావాలవల్ల ఏర్పడిన ఆర్థిక, సాంఘిక వత్యాసాలను నిర్మూలించ

(మిగతా 2 వ పేజీలో)

సంజీవయ్య అస్థినిమజ్జనం

1 - పేజీ తరువాయి

ఇక్కడ సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ మండలి వేంకటకృష్ణారావు నిర్వహించారు.

స్థానిక దుర్గామల్లేశ్వర ఘాట్‌నుంచి ప్రత్యేక లాంచీలో మంత్రి నదీగర్భంలోకి వెళ్లి వేద మంత్ర పఠనం మధ్య స్వర్గీయ నాయకుని అస్థికలను చిలాభస్మాన్ని పవిత్ర కృష్ణా జలాల్లో కలిపారు.

అంతకు పూర్వం ఉదయం 8 గంటలకు గవర్నర్ పేటలోని సిటీ కాంగ్రెసు కార్యాలయంనుంచి శ్రీ సంజీవయ్య అస్థికలశాన్ని జీపులో పూరేగింపుగా బీ పెంటారెడ్డి గోపాల రెడ్డిరోడ్డు, కెనాల్ రోడ్డు మీదుగా తీసుకు వెళ్లారు. లోపలో ప్రజలనేక మంది స్వర్గీయ నాయకుని అస్థి కలశానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

నేటి అస్థి నిమజ్జన కార్యక్రమానికి ఇంకా సిటీ కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు పండూ సాహెబ్ నెనుకబడిన తరగతుల కాంగ్రెసు అధ్యక్షులు చదలవాడ వెంకటరావు, సిటీ కాంగ్రెసు కార్యదర్శులు శ్రీయుతులు రాఘవరావునాయుడు, కోట సుబ్రహ్మణ్యం శ్రీ ఘంటా కృష్ణమూర్తి ప్రభృతులు హాజరైనారు.

రాజమండ్రి దగ్గర అస్థినిమజ్జనం

దేవాదాయశాఖామంత్రి శ్రీ మూర్తిరాజు నేటి ఉదయం పుష్పగిరిఘాట్ వద్ద గోదావరిలో శ్రీ సంజీవయ్య అస్థికలను నిమజ్జనం చేశారు. వేద పండితులు వేదోక్తవిధులు నిర్వహించినతర్వాతఅశేష ప్రజాసమూహంసమక్షాన మంత్రి శ్రీ మూర్తిరాజు నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు, పలువురు శాసన సభ్యులు, కాంగ్రెసు వాదులు, అధికారులు హాజరయ్యారు.

ఆ తర్వాత జరిగిన సభలో శ్రీ మూర్తిరాజు ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్యకు జోహార్లు అర్పించారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రేమళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవయ్య పేరిట పుష్పగిరిఘాట్‌లో నిర్మించబడనున్న సత్రానికి శ్రీ మూర్తిరాజు శంకుస్థాపన చేశారు. అస్థినిమజ్జనానికి ముందు అస్థికల కలశాన్ని రాజమండ్రి పట్టణంలో పూరేగించారు. పట్టణంలో 10 వేలమంది పేద ప్రజలకు అన్నదానం జరిగింది.

తుంగభద్రలో

శ్రీ సంజీవయ్య అస్థికల కలశాన్ని నేడు కర్నూలు పట్టణంలోని ప్రధాన వీధులలో పూరేగించారు. శాసన సభ మాజీ సభ్యుడు శ్రీ మాదన్న, శ్రీ ఎం. హుస్సేనప్ప అస్థికల కలశాన్ని పట్టుకుని అలంకృతమైన జీపులో కూర్చున్నారు. జీపు ముందు "రఘుపతిరాఘవ రాజారాం" ఆలాపిస్తూ బ్యాండు బృందం నడిచింది. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. పి. సుబ్బారెడ్డి, శ్రీయుతులు ఈశ్వరరెడ్డి, ఎస్. కె. లింగం, ఇల్లూరి కృష్ణమూర్తి, బంపాల సయ్య, శ్రీమతులు వై. వి. శేషమ్మ, ఎస్. వెంకటసుబ్బమ్మ తదితరులు పూరేగింపులో పాల్గొన్నారు.

తుంగభద్ర, హంద్రినీవాలు సంగమంవద్ద శ్రీ సంజీవయ్య రెండవ సోదరుడు శ్రీ దామోదరం ముద్దన్న నేటి ఉదయం 9.40 గంటలకు శ్రీ సంజీవయ్య అస్థికలను నిమజ్జనం చేశారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ వి. బి. సుబ్బారెడ్డి, శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ బి. జి. ఎల్లయ్య హాజరయారు.

మరొక అస్థి కలశాన్ని స్థానిక శాసన సభ్యుడు శ్రీ పి. రహిమాన్‌ఖాన్ యిక్కడనుండి సుమారు 32 మైళ్ళదూరంలో వున్న సంగమేశ్వరంకు తీసుకువెళ్ళి అక్కడ అస్థి నిమజ్జనం చేశారు.

అమెరికా, రష్యాలపై చైనా విమర్శ

హాంకాంగ్, మే 21 : కొన్ని గంటలలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ మాస్కో పర్యటనకు బయలుదేరి వెళ్ళనున్న తరుణంలో పెకింగ్ రేడియో ఒక అధికార ప్రకటన చేస్తూ, ప్రపంచంపై ఆధిపత్యం చెలాయించాలని అమెరికా, రష్యాలు కలలు కంటున్నవని విమర్శించింది.

ప్రపంచాధిపత్యానికి యీ రెండు దేశాలు కలుస్తున్న కలలను కొత్తగా ఆవిష్కరించిన దేశాలు సమ్ముచేయగలవని ఆ రేడియో తెలిపింది.

పెకింగ్ రేడియో శ్రీ నిక్సన్ మాస్కో పర్యటనను గురించి ప్రస్తావించ లేదు. కాని యిప్పుడు యీ ప్రకటన వెలువడగా నిక్సన్ మాస్కో యాత్రకు పీకింగ్ వైపులో పీస్తున్న విషయాన్ని సూచిస్తున్నది.

ఒకటి, రెండు అగ్రరాజ్యాలు ప్రపంచ పత్యానికి ప్రయత్నిస్తున్నట్టు చైనా తరచు ఆరోపిస్తున్నది.

—o:o—

ఈ యేడు 25 ప్రత్యేక తపాలాబిళ్ళల జారీ

న్యూఢిల్లీ, మే 21 : ఈసంవత్సరం తంతి తపాలా శాఖవారు 25 ప్రత్యేక తపాలా బిళ్లలను జారీ చేస్తారు.

వీటిలో ఒకటి అయిన ఆర్‌టి ఉద్యమ స్థాంపును ఫిబ్రవరి 26వ తేదీనే విడుదల చేశారు. భారత స్వాతంత్ర్య రజతోత్సవాలకు సంబంధించిన 3 తపాలా బిళ్లలను విడుదల చేస్తారు. ఇవి 20 పై, 85 పై, రు—1.45ల స్థాంపులు. ఆదే రోజున, అనగా ఆగస్టు 15వ తేదిన మరో రెండు స్థాంపులను విడుదల చేస్తారు. వీటిలో సైనిక దళాల సాహస ధైర్యాలను చూపించేది. రెండవది శ్రీ అరవిందుని చిత్రం ఉన్న స్థాంపు.

ఒలింపిక్ క్రీడోత్సవాల సందర్భంగా జులై 15న రెండు ప్రత్యేక తపాలా బిళ్లలను విడుదల చేస్తారు. మరో రెండు స్థాంపులను నంబర్ 3న విడుదల చేస్తారు.

LA CHATELAINE
(Central School Syllabus To be Affiliated)
EXCLUSIVE RESIDENTIAL SCHOOL

for Girls & Boys of the Age group 3 To 13
Small Classes: Intensive Coaching Nutritious food: High discipline
Admissions open From 18th May '72
Contact Principal at No 2, Nowroji Road, Chetpet, Madras-31. Phone : 661009.
For City Children a special Day Boarder plan is offered

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం
ఆపరేషన్ సర్కిల్, రాజమండ్రి-1
అమ్మకపు నోటీసు : నెం. పి /72

ఈ క్రింద తెలియచ్చిన స్టోర్సు సామగ్రిని ఉన్నది ఉన్నట్లు వున్నచోటనే పద్ధతిలో వ్రాతపూర్వకంగా సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు కవర్లు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసుకు ఈ క్రింద తెలియచ్చిన తేదీలో సా. 3 గంటలలోపు అందవలెను.

టెండర్లు అదే తేదీలో సా. 4 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అనుమతి పొందిన ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

క్ర.నెం.	సామగ్రి సంగ్రహ వివరం	సుమారు పరిమాణం	స్పెసిఫికేషన్ నెంబరు	గడువు తేది
1	2	3	4	5
1.	కాపర్ స్క్రాప్	14.7టన్నులు	ఎ 7	3—7—72
2.	అల్యూమినియం స్క్రాప్ ఎసిఎస్‌ఆర్ కండక్టర్ స్క్రాప్	1685.5 కేజీలు	ఎ 8	3—7—72
3.	250 కెడబ్ల్యు కృప్స్ సెట్టుకు పనికి వచ్చే డీజల్ స్పేరు పార్ట్సు కాకినాడ పవర్ హౌస్ వద్ద	39 బిటములు	కె 1	5—7—72
4.	300 కెడబ్ల్యు కృప్స్ సెట్టుకు పనికివచ్చే స్పేర్ పార్ట్సు కాకినాడ పవర్ హౌస్ వద్ద	67 బిటములు	కె 2	5—7—72
5.	175 కెడబ్ల్యు సిటిపి సెట్టుకు పనికి వచ్చు డీజల్ స్పేరుపార్ట్సు కాకినాడ పవర్ హౌస్‌వద్ద	98 బిటములు	కె 3	5—7—72
6.	3.58 × 2.75 మీటరు వ్యాసం గల ది 1 నెంబరు, 4.75 × 1.85 మీటర వ్యాసం గలది 2 నెంబర్లు ఆయిల్ టాంకులు రాజమండ్రి పవర్ హౌస్ వద్ద లభించును	3 నెం	ఎస్ 1	6—7—72
7.	ఆయిల్ టాంకులు 4.75 × 1.85 మీటర్లు వ్యాసం గలవి 2 నెంబర్లు, 3.58 × 2.75 మీటర్లు వ్యాసం గలవి 2 నెంబర్లు కాకినాడ పవర్ హౌస్ వద్ద లభించును	4 నెం	ఎస్2	6—7—72
8.	ఆయిల్ టాంకులు 2.36మీటర్లు వ్యాసం 10.92 మీటర్లు పొడవు 10,000 గ్యాలన్ల కెపాసిటి గలవి. బొమ్మూరు హెచ్.ఎస్.ఎస్. వద్ద లభించును.	2 నెం	ఎస్3	6—7—72
9.	3.3 కె.వి ట్రాన్స్‌ఫార్మర్స్ కాకినాడ పవర్ హౌస్ వద్ద	5 నెం	ఎస్4	3—7—72
10.	డీజల్ స్పేర్ పార్ట్సు బొమ్మూరు సెంట్రల్ స్టోర్సు వద్ద లభించును	157బిటములు	ఎస్5	5—7—72

వివిధ బిటములు కలిగినటువంటి పూర్తి వివరములు గల టెండరు స్పెసిఫికేషన్లను మరియు అమ్మకపు షరతులు, నిబంధనలను నెట్టు 1 కి రు. 5.15 లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజమండ్రి మీద డిమాండు డ్రాఫ్టు ఓన్ అకౌంటెంట్ / ఎక్స్‌టెండిచర్, ఎ. పి. ఎస్. ఐ. బోర్డు, రాజమండ్రి వారి పేర్న డ్రాచేసి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో దాఖలు పర్చి పొందవచ్చును. ఇతర విధములైన చెల్లింపులు ఆమోదించరు. ఎటువంటి పోస్టల్ బాధ్యములకు గాని శాఖ ఆఫీసు బాధ్యత వహించదు.

విడివిడిగా బిటములకు వివిధ టెండరర్లకు డిస్పోజల్ ఆర్డరు యిచ్చుటకు ఈ క్రింది సంతకపుదారునిచే హక్కు రిజర్వు చేసుకొనబడింది. ఏ టెండరుకు గాని స్పెసిఫికేషనులోని అన్ని బిటములు ఖాయపర్చు షరతుకు బోర్డు బాధ్యత పుండదు. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరు నైనను లేక అన్ని టెండర్లను నిరాకరించే హక్కు ఈ క్రింది సంతకపుదారునికి కలదు.

స్పెసిఫికేషన్లు 29—5—72 నుండి అన్ని పని రోజులలోనూ ఆఫీసు పని వేళలలో గడువు తేదీలకు 1 రోజు ముందు రోజు వరకు అమ్మబడును.

టెండరు షెడ్యూలు కొమగోలు చేసిన వారు మాత్రమే కోట్ చేయవలెను.

కె. అనంతస్వామిరావు
సూపరింటెండింగ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు

సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి ఆఫీసు
ఆపరేషన్ సర్కిల్, రాజమండ్రి-1
వేలం నోటీసు నెం. పి 1/72

సెంట్రల్ స్టోర్సు బొమ్మూరు వద్ద లభించగల ఈ క్రింది తెలియచర్చిన సామగ్రి వున్నది వున్నట్లే, వున్న చోటనే అను పద్ధతిలో బహిరంగ వేలంలో విక్రయించెదరు. వేలమును స్టోర్సు ఆవరణలో క్రింద తెలియ పర్చిన తేదీలలో మ. 2 గంటల నుండి నిర్వహించెదరు.

స్పెసిఫికేషన్ నెంబరు	సంగ్రహ వివరములు	సుమారు పరిమాణములో	వేలం తేది
A 1	జి. ఐ. స్క్రాప్	5670.25 కేజీలు	26—6—72
A 2	ఎం.ఎస్. స్క్రాప్	8296 కేజీలు	డిటో
A 3	స్పైర్‌పుడ్ స్క్రాప్ (భవలేశ్వరం వద్ద లభించగలదు)	8755 కేజీలు	డిటో
A 4	బ్యాటరీ స్క్రాప్	16 నెంబర్లు	డిటో
A 5	పాతపైర్లు, ట్యూబులు	94 నెంబర్లు	డిటో
A 6	లవ్ ట్రీటెడ్ పుడ్ పోల్స్	190 నెంబర్లు	డిటో
B 1	మినలేనియస్ బిటములు	9 బిటములు	డిటో

వేలం యొక్క పూర్తి వివరములు, నిబంధనలను ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసునుండి దరఖాస్తు పెట్టుకొని పొందవచ్చును.

కె. అనంతస్వామిరావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్.

SCI
The Shipping Corporation Of India Ltd.
స్టీల్‌క్రెట్ హౌస్, దిన్‌షా వాచా రోడ్డు, బొంబాయి-20

టి.ఎస్.ఎస్. 'స్టేట్ ఆఫ్ మద్రాస్'
స్టైయిత్స్ / మద్రాస్
సైనిక ప్రయాణికులు మరియు సరకులతో సింగపూర్, పోర్ట్ స్విటన్‌హాం, పినాంగ్‌అనుండి నాగపట్నమునకు తేది 24—5—1972 ఉ. 7 గంటలకున్నూ, మద్రాసునకు తేది 25—5—1972 ఉ. 7 గంటలకున్నూ చేరుకొనును.
ప్రయాణికులు నౌకనుండి వెంటనే దింపబడు యేర్పాట్లు చేయబడును.
మద్రాసు ప్రయాణికులు నార్త్ క్వేలో దింపబడెదరు.
క్యాంటాంగ్ లటోకా, సీవా, అడిలైడ్, ఫ్రీ మేంటిల్, సిడ్నీ, మెల్బోర్న్ లకు కూడా సరకులను సింగపూరువందు మార్పుచేయు సరతుపై అంగీకరించబడును.
వివరములకు : ఏజెంట్లు :
మెస్సర్స్ కె.పి.వి. షేక్ మహమ్మద్ రౌదర్ & కం. ప్రైవేట్ లిమిటెడ్
41, లింగిచెట్టి వీధి మద్రాసు—1.
ఫోన్ : 26756 — 3 లైనులు తంతి : "SHIPINDIA"
పండగళ్ళాక్షి, నాగపట్నం.
ఫోన్ 272 తంతి : "SHIPINDIA"

ఆర్థిక వ్యవస్థను రాక్‌ఫోర్ట్ పటిష్ఠం చేస్తుంది

మన గ్రామాలలో ఒక ఆర్థిక విప్లవం నడుస్తున్నది. సంకీర్ణమైన నీటి పారుదల పనులను నిర్మించటం వల్ల పుష్కలంగా పంటలు పండి పల్లె సీమలు భోగ భాగ్యాలతో తులతూగుతున్నాయి. మట్టి గుడిసెలు పోయి ఇటుకరాతి భవనాలు ఉద్భవిస్తున్నాయి. పండిన పంటను భద్రంగా నిల్వచేసుకోవటానికి ప్రతి చోటా సైలోలు వెలుస్తున్నాయి.

అడుగడుగులో రాక్‌ఫోర్ట్ సిమెంట్ విప్లవానికి చేయూత నిస్తున్నది. ఆర్థిక వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నది.



రాక్‌ఫోర్ట్
దాల్మియా సిమెంట్

దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్,
రిజిస్టర్డ్ ఆఫీసు & వర్క్స్ : దాల్మియాపురం, తమిళ్ నాడు.
హెడ్ ఆఫీసు : 4, పిండియా హౌస్, న్యూ ఢిల్లీ-1.
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :
సిమెంట్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్,
దాల్మియాపురం, తమిళ్ నాడు.

GOVAN/DDB/7112

మే 26 విడుదల!

మా అభిమాన హీరో కృష్ణ

స్వీట్‌గరల్ శుభతో కలసి నటించిన చిత్రం!

డాండీ సమర్పణలో శ్రీమూర్తి ప్రొడక్షన్స్ వారి

గూడుపుఠాణి

దర్శకత్వం మీర్జాబేగ్ జి.సాంబశివరావు

దర్శకత్వం పి.లక్ష్మీదీపక్

డిస్టిబ్యూటర్ శ్రీఫిలింస్

ఈ చిత్రం గురించి 25—5—72రాత్రి 9—30గంటలకు వివిధభారతిలో ప్రముఖనిర్మాత శ్రీ డాండీసరిచయవాక్యాలతో,నూతనతారాభిభ వ్యాఖ్యానంతో ప్రత్యేకరేడియోకార్యక్రమంవినండి

స్వతంత్ర ప్రతిపత్తి కోర్కె విడనాడి కేంద్ర విధానాలను అమలుపర్చండి

తమిళనాడు డి. ఎం. కె. ప్రభుత్వానికి కాంగ్రెసు అధ్యక్షుడు శర్మ సలహా

మధురై, మే 21 : రాష్ట్రానికి ఇంకా హెచ్చు స్వతంత్ర ప్రతిపత్తి కావాలన్న కోరిక విషయంలో వివాదం పెంచుకోవటం విరమించి కేంద్రం అనుసరిస్తున్న సోషలిస్టు విధానాలను కార్యక్రమాలను అమలు చేయవలసిందిగా తమిళనాడులోని డి. ఎం. కె. ప్రభుత్వానికి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శంకరదయాల్ శర్మ నిన్న సలహా యిచ్చారు.

రెండు రోజులు జరిగే తమిళనాడు కాంగ్రెస్ రాజకీయ సమావేశాన్ని ఆయన నిన్న యిచ్చట ప్రారంభిస్తూ సామాన్య మానవుని శ్రేయస్సుకై డి. ఎం. కె. ప్రభుత్వం ఏవైనా చర్యలు తలపెడితే వాటిని యితర రాష్ట్రాలలో కూడా అమలు చేయాలని తాము సిఫార్సు చేయుగలమని శ్రీ శర్మ అన్నారు.

కేంద్రాన్ని దూషించటం మానివేయవలసిందిగా ఆయన డి. ఎం. కె.కు సలహాఇస్తూ సామాన్య మానవునికి పనికివచ్చే పథకాల అమలుకు కేంద్రం సహాయం చేయగలదని హామీ యిచ్చారు. ప్రజలచే ఎన్నుకొనబడిన డి. ఎం. కె. ప్రభుత్వాన్ని కేంద్రం బర్తరఫ్ చేయగలదన్న వదంతులను ఆయన తిరస్కరించారు.

కాంగ్రెస్ నాయకులకు సుబ్రహ్మణ్యం సలహా

సమావేశంలో కేంద్ర ప్రణాళికామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ కాంగ్రెసును విమర్శించటం ద్వారా అధికారంలోకి వచ్చిందనే కారణంపై డి. ఎం. కె.ను విమర్శించవద్దని కాంగ్రెసుకు సలహా యిచ్చారు. డి. ఎం. కె. కూడా రెండు రకాలుగా మాట్లాడే పద్ధతి విరమించాలని ఆయన కోరారు.

సోషలిస్టు సమాజం స్థాపనకు కాంగ్రెసు వాదులు గాంధేయ మార్గాలను అనుసరించాలని కూడా ఆయన కోరారు. కాంగ్రెసువాదులు ఎక్కువ మందిని పార్టీలో చేర్చించాలని కూడా ఆయన కోరారు.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరబాహు, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు ఆర్. వి. స్వామినాథన్‌లు ప్రసంగిస్తూ, డి. ఎం. కె. కోరుతున్న ఎక్కువ అధికారాలు కావాలన్న కోర్కె తమిళనాడు విడి పోవడం వంటిదేనని అంటూ యీ కోర్కెను విడనాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అక్షమందితో ఊరేగింపు

రాజకీయ మహాసభల సందర్భంగా లక్ష మందితో కాంగ్రెసు పార్టీ బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపింది. ఈ పూరేగింపులో ఐ. ఎన్. ఎ. సభ్యులు, ఐ. ఎన్.టి. యు. సి. సభ్యులు, కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ, కేంద్రమంత్రి మోహన కుమారమంగళం, తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు వీరబాహు ప్రభృతి నాయకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెసు సాధించిన వాటిని వివరించే బొమ్మలు గూడా ఈ పూరేగింపులో వున్నాయి. ప్రధాని విధానాలను బలపరుస్తూ, డి. ఎం. కె. విధానాలను విమర్శిస్తూ నినాదాలు చేశారు.

పూరేగింపులో 200 బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, 200 కారులు, జీపులు పాల్గొన్నాయి. ఈ పూరేగింపులో మొదటి వరుస నుండి చివరివరకు ఏ ఒక్క భవనం ముందు నుండి అయినా సాగిపోవటానికి రెండు గంటల కాలం పట్టింది.

———:o:———

సయానా విదేశాంగమంత్రి శ్రీ ఎన్. ఎన్. గాన్‌పాల్ మే 19 న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో మంతనాలు జరిపారు.

దేవాలయాల ధర్మకర్తల, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం

—హైదరాబాద్ సమావేశం సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 21 : రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు ధర్మకర్తల నియామకం, జిల్లాలోని ప్రతి కోర్టులోను న్యాయవాదుల నియామకం, దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకాలకు సంబంధించి దేవాదాయ శాఖ మంత్రి శ్రీ మూర్తిరాజు ఇటీవల ఏర్పాటు చేసిన సమావేశం కొన్ని ముఖ్యమైన సూచనలు చేసింది.

జగద్గురు త్రిదండి నారాయణజీర్‌స్వామి, దేవాదాయ మాజీ కమీషనర్లు శ్రీయుతులు పైడి లక్ష్మయ్య, ఆర్. వెంకటరెడ్డి, నారాయణచెట్టి, మాజీ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగార్లను ఈ సమావేశానికి మంత్రి ఆహ్వానించారు.

దరఖాస్తులను పిలవడం ద్వారా ధర్మకర్తలను నియమించే ప్రస్తుత విధానం పట్ల ఈ సమావేశం వ్యతిరేకతను వ్యక్తం చేసింది. తమ తమ ప్రాంతాలలో తగిన వ్యక్తులను ఎంచి, వారిని ధర్మకర్తలుగా నియమించే అధికారాన్ని కమీషనర్‌కు, డిప్యూటీ కమీషనర్లకు, అసిస్టెంట్ కమీషనర్లకు ఇవ్వాలని ఈ సమావేశం సూచించింది.

జిల్లాలలోని కోర్టులలో న్యాయవాదుల నియామకానికి సంబంధించి, ఇందుకు జిల్లా జడ్జిలను న్యాయవాదుల జాబితాను పంపమని కోరనవసరంలేదనీ, ఈ న్యాయవాదులనుదేరుగా ధర్మకర్తలే నియమించాలనీ ఈ సమావేశం భావించింది.

రాష్ట్రంలోని దేవాలయాలకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల నియామకం గురించి, సంస్కృతం బాగా అధ్యయనం చేసిన వారినే ఇక ముందు ఈ ఆఫీసర్లుగా నియమించాలని సూచించారు.

పునరుద్ధరణకు ఏ దేవాలయాలనుంచి తీసుకునే ముందు మొదట వివరాలతో సమగ్ర కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు.

దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కె. వాసుదేవరావు పత్రికల వారితో మాట్లాడుతూ, తాము చేసిన అన్ని సూచనలను పరిశీలించి, తగు సలహాలు ఇవ్వడానికి ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఈ సమావేశం నిశ్చయించిందని చెప్పారు. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని కూడా చెప్పారు.

———:o:———

బలహీన వర్గాలకు ఇండ్ల స్థలాలు

—మంత్రి లక్ష్మణదాసు వివరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మే 21: భూమి లేని పేదలు గ్రామ ప్రాంతాలలోని సంఘంలోని బలహీన వర్గాలకు 40 కోట్ల ఖర్చుతో ఈ సంవత్సరాంతంలోగా ప్రభుత్వం ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తుందనీ, ఈ ఖర్చు అంతాకేంద్ర ప్రభుత్వమే భరిస్తుందనీ, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ బుడాలపు లక్ష్మణదాసు తెలిపారు.

ప్రభుత్వోద్యోగులు మూడు సంవత్సరాల పాటు నెలసరి వాయిదాలు, తరువాత సులభ వాయిదాల పద్ధతిపై ఇళ్లు కట్టుకొని వెళ్లించేపద్ధతిని వారందరికీ గృహములు నిర్మించి యివ్వబడుతాయనీ ఈ కార్యక్రమంలో సిండికేటు బ్యాంకు వారికరవే శ్లాఘనీయమైన కృషి చేస్తున్నారనీ అన్నారు.

రాష్ట్రమంతటికీ మురికి వాడల నిర్మూలన బోర్డు త్వరలో ఏర్పడబోవుతుందనీగృహ నిర్మాణ సంస్థ ప్రస్తుతం 14 జిల్లాలలో నిర్వహిస్తున్న తన కార్యక్రమాలకు త్వరలోనే యితర జిల్లాలకు కూడా విస్తరించేయగలదని అంటూ, పట్టణాలలో భారీగా పడియున్న స్థలాలన్నింటినీ ప్రభుత్వం వశం చేసికొని యిండ్లు కట్టించి యివ్వడం తమ అభిమతమనీ అన్నారు.

మంత్రి శ్రీ లక్ష్మణదాసు జిల్లా కలెక్టర్ శ్రీ ఎన్. గోవిందరాజన్, జి. వెంకటరెడ్డి (టౌన్ ప్లానింగ్ డైరెక్టర్) శ్రీ మాలే వెంకటనారాయణ (మాజీ ఎం. ఎల్. ఎ) వెంట రాగా బట్టివలసపాడు, కబాడిగూడెం మొదలైన మురికి వాడలను దర్శించి వాని అభివృద్ధి విషయమై సంప్రతించారు.(స్టాఫ్)

సన్నకారు రైతులపట్ల శ్రద్ధ

సహకార సంస్థలకు చవాన్ విజ్ఞప్తి

పూనా, మే 21 : తక్కువ సలుకుబడిగల సన్నకారు రైతుల పట్ల వీరైనంతవరకు శ్రద్ధవహించవలసినదిగా సహకార సంస్థలకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్ విజ్ఞప్తి చేశారు.

రిజర్వు బ్యాంకుకు చెందిన సహకార బ్యాంకర్ల శిక్షణ కళాశాలలో స్వర్గీయ ప్రొఫెసర్ డి. సి. కార్వే చిత్రపటాన్ని శ్రీ చవాన్ నిన్న ఆవిష్కరిస్తూ, గ్రామాలలో కొత్త బ్రాంచీలను ప్రారంభించడంలో వాణిజ్య బ్యాంకులు చేసిన కృషికి సంతృప్తి వ్యక్తం చేశారు. పరపతి సంస్థలు, సహకార పరపతి సంఘాలు లేని రైతులకు, తక్కినవారికిగల మధ్య తేడాను తొలగించాలన్నారు. రిజర్వు బ్యాంకు, ఇతర వాణిజ్య బ్యాంకులు అనుసరిస్తున్న పంథా సరియైనదేనని అయితే వాటి సంఖ్యను ఇంకా పెంచవలసి ఉన్నదనీ అన్నారు.

———:o:———

సంపూర్ణ ఆరోగ్యం పొందండి



[illegible] 22 [illegible] డా. రాయ్ (గవర్నమెంటు రిజిష్టర్డు) నీరసము, నరములు బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరములు బలహీనత తగ్గడం ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ. 8.00 నుండి 1.00 వరకు సా 4.00నుండి రా.9.30వరకు

ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితము.

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు : మొదట అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3. (ఫోన్: 74658)

హెడ్ ఆఫీసు : మొదట అంతస్తు, సెయింట్ మేరీస్‌రోడ్, మనోహరటాకీస్‌వద్ద, సికింద్రాబాద్ ఫోన్ : 72184)

రొంపేరు షట్టర్లు తొలగించాలి

వేటపాలెం రైతుల అభ్యర్థన

చీరాల, మే 21 : రొంపేరు డ్రెయిన్ కట్‌కు ఏర్పాటు చేసిన షట్టర్లను తొలగించాలని వేటపాలెం సమితి రైతులు కోరారు. మురుగునీరు సముద్రంలోకి బాగా పోకుండా అష్టట్టర్లు అడ్డుకుంటున్నాయని అందువల్ల ప్రతిసీటా పదివేల ఎకరాలు ముంపునకు గురవుతున్నదనివారు పేర్కొన్నారు.కుంటేరుపై పెద్ద వైఫను కావాలన్నారు. రైతుల సమావేశమునకు శ్రీ రామ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ విషయం డ్రయినేజి శాఖా మంత్రికి వివరిస్తామని శాసనసభ్యుడు శ్రీ జి. కోటయ్య అన్నారు. చేనేత వారికి గృహనిర్మాణ సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. శ్రీ ఎ. శ్రీనివాసరావు, శ్రీ కె. గౌరవాదం ప్రభృతులు ప్రసంగించారు.

కళలకు సంగీత నాటక అకాడమీల ప్రోత్సాహం

మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు వివరణ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మే 21 : గుడివాడ కళాశాల పూర్వ విద్యార్థి, చిత్రలేఖనలో విదేశాలలో పరిశోధన జరుపుతున్న శ్రీ ఎస్. వి. రామారావుకు, గుడివాడ పూర్వ విద్యార్థి సంఘం వారు ఆంధ్రప్రదేశ్ హోంశాఖామంత్రి శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తినాయుడు అధ్యక్షతన సన్మానం చేశారు.

మంత్రి కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ, కళలు, కవిత్వం ఒక వ్యక్తి యొక్క భావాలు వాటిద్వారా ప్రదర్శితమవుతాయి. వారి భావాల ద్వారా దీనిలో మంచి తనాన్ని పెంపొందించుకోవాలన్నారు. చిత్ర లేఖనం, ఇతర కళలు ప్రభుత్వం ఆదరించటానికి మనమువ్వాన్ని ఆర్థిక మదుపులు సరిపడవన్నారు. ఒక దేశంలో స్వేచ్ఛగా, స్వతంత్రగా ప్రతికగల మనే భావన ప్రతిపౌరునికీ కలగాలన్నారు. ప్రభుత్వం కళలను ప్రోత్సహించటకు అనేక ఆలోచనలు చేస్తున్నది. మన ముఖ్య మంత్రి మంచి ఆలోచనలు గల వ్యక్తి. ఆయన మంచి వేదాని. సంగీత నాటక అకాడమీ, ఆంధ్ర నాటక అకాడమీ ఈ కళలను ప్రోత్సహిస్తున్నారు. శ్రీయుతులు పెద్దింటి రామస్వామినాయుడు, పి. నాగేశ్వరరావు (పూర్వ సంఘ అధ్యక్షులు) మాట్లాడుతూ శ్రీ ఎస్. వి. రామారావు చిత్రతోరణలో జరుపుతున్న కృషిని అభినందించారు.

తొలుత ఎ. ఎస్. ఆర్. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ సి. చంద్రశేఖరరావు అధ్యక్షులకు స్వాగతం చెప్పారు.

సన్మానపత్రం శ్రీ ఎస్. వి. రామారావు కృతజ్ఞత తెలిపారు.

శ్రీ పి. నిత్యనారాయణ సభకు సమర్పణ చేశారు.

పూర్వ విద్యార్థి బృందంతరపు శ్రీ ఎస్. వి. రామారావుకు పండిత శాఖ మంత్రిగారిచే బహూకరింపజేసి సత్కరించారు.

———:o:———

త్రివేండ్రం, మే 21 : కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్రంలో గోధుమ, బార్లీ, వోట్సు పంటలు పండించే అవకాశాలు పరిశోధనలో ఉన్నాయి.

ప్రియమైన బాబ్జీకు,
నాకిద్దరు బ్బాయిలు బాగా నిండి పోయినారు. రేపు వచ్చు దాళ్ళి అయ్యి బ్బాయికు ఇళ్ళు పెళ్ళి చేయడానికి తాను కెళుతున్నాను. నా అక్కౌంటులో ఉన్న 16 రూపాయలు పంపేసాను. ఉన్నది. మరి సంగతి నేను బాగా మక్కువ లేని నడుచుకుంటాను. డబ్బు ఎంతో సరాగా ఉంటుంది. డబ్బు కూడ పెట్టుడం మంచిదని అమ్మ అంటుంది. నీ బామర్దుడు నాయుడ్డులు నీ క్షేమం గిట్టు

ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్



FDS AB 1748 TE

కిషోర్ కుమార్

మన అందరికీ ఇష్టమైన నటుడు-గాయకుడు కిషోర్ కుమార్ తన మేనల్లుడికి 12వ జన్మదిన సందర్భంలో ఒక నెల్కో సోనా బహుకరించారు.

ఇప్పుడు కిషోర్ కుమార్, ఆశ్చర్య పోతూ ఏ మంటున్నారో తెలుసా? "నా మేనల్లుడు తనముందు నేను పాడే బదులు, నెల్కో సోనా లోనే నాపాట వింటే బాగుంటుంది అంటాడు!

ఇండియాలోని 2-బ్యాండ్ల ట్రాన్సిస్టర్స్ అన్నిటికన్న మంచి రేడియో నెల్కో సోనా

ది నేషనల్ రేడియో & ఎలక్ట్రానిక్స్ కం. లిమిటెడ్

బొంబాయి • కలకత్తా • ఢిల్లీ • మద్రాస్

Creative Unit-271

దంతవైద్యులు అంటున్నారు

నియమానుసారం పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే ఇగుళ్ల బాధలను దంతక్షయాన్ని అరికట్టుతుంది.

ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండేవారు అయాచితంగా అంటున్నారు.

"నేను 30 సంవత్సరాలకు పైగా ఫోర్‌హెన్స్‌ను సక్రమంగా రోజూ వాడుచున్నాను అని చాలా సంతోషముతో మీకు తెలుపుచున్నాను...నా చాలా సంవత్సరాల జీవితంలో (ఇప్పుడు నా వయస్సు 68 ఏళ్లు) దంతవైద్యుని వద్దకు వెళ్లుట ఎన్నడూ సంభవించలేదు...మా కుటుంబంలో వున్న మొత్తం 10 మందిమి ఫోర్‌హెన్స్ వాడేవాళ్ళమే."

(సంతకం) వి.ఎస్. పద్మనాభన్ అహమ్మద్‌నగర్

"ఇగుళ్ల ప్రాముఖ్యత నాకు తెలియును ఎందుకనగా కేవలం అప్పుడే మన పళ్ల దృఢంగా వుంటాయి. అందుచేతనే ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును నేను వాడుచున్నాను."

(సంతకం) మురిసే డిసూజా, గోవా

"బెంగుళూర్ యందలి మిలిటరీ హాస్పిటల్‌లో గల దంత స్పెషలిస్టు వద్దకు నేను వెళ్ళియుంటిని. చికిత్సానంతరం ఆ స్పెషలిస్టే ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండమని నాకు సలహా నిచ్చిరి. నేను గత 9 సంవత్సరముల నుండియు ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును రోజూ వాడుచున్నాను"

(సంతకం) కె.ఆ. ప్రభాకర్ బొంబాయి

(జాబ్ ఫీమేనర్స్ అండ్ కం. లి. వారి ప్రతి ఆఫీసులలోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును)

సక్రమ దంత సంరక్షణ కోసం ఫోర్‌హెన్స్ టూత్ పేస్టును, ఫోర్‌హెన్స్ డబుల్-ఎక్షన్ టూత్ బ్రష్‌ను రాత్రి, పుదయం ఉపయోగించండి...నియమానుసారంగా మీ దంతవైద్యుని వద్దకు వెళ్లండి!

ఉచితం! "దంతములు ఇగుళ్లు గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము"

• మీ ప్రతికోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి-15 తో కూపన్‌తో పాటు పంపండి.

పేరు వయస్సు

చిరునామా

• ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, గుజరాతీ, ఉర్దు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం, వీటిలో మీకు కావలసిన భాష క్రింద గీత గీయండి.

ఫోర్‌హెన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

106F-203 TL

మీ సుఖ సంపదలకు మంత్రం "బంగారం అంటే పంట, బంగారం అంటే పంట కోసం పుష్కలంగా నీరు, ఊరి పుష్కలంగా నీరు, ఊరి పుష్కలంగా నీటి కోసం....

క్రాంప్టన్ పంపు, క్రాంప్టన్ మోటారు, క్రాంప్టన్ స్టార్టరు, యింకా స్విచ్ ఫ్యూజ్"



క్రాంప్టన్ వారు తయారుచేసే విద్యుత్ పరికరాలు, క్రాంప్టన్ వారింగల ఎన్నో సంవత్సరాల అనుభవానికి, అనుపమానమైన సాంకేతిక నైపుణ్యానికి సమగ్రమైన సహకారం కోసం, మీ దగ్గరలో నున్న క్రాంప్టన్ విక్రేత దగ్గరకు బయ్యి వారి వెళ్ళండి. అతడు మీకు అన్నివేళలా, అన్ని విధాలా సహాయ పడటానికి సిద్ధంగా ఉంటాడు.

Crompton Greaves LIMITED

మీ సుఖ సంపదలకు ఓ మంత్రం క్రాంప్టన్ విద్యుత్ యంత్రం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 75667 & 75226